సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం | 5 | డిసెంబర్ | 2024 | పేజీలు




## చెట్లు కూలడానికి భూకంపానికి ఎలాంటి సంబంధం లేదు



ప్రజలు బయాందోళన చెందవద్దు అమ్మవార్ల దీవెనలతో జిల్లాలో ఎలాంటి నష్టం జరగలేదు

సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్

2 లో



# అమ్మో భూకంపం

### ఉమ్మడి వరంగల్ జిల్లాలో భూకంపనల కలకలం

### ఉలిక్కి పడ్డ ప్రజలు కింద పడ్డ సామాగ్రి

సూర్యబ్యూరో ఉమ్మడి వరంగల్ , డిసెంబర్ 04, ఉమ్మడి వరంగల్ జిల్లాలో భూప్రకంపనలు కలకలం సృష్టించాయి. బుధవారం ఉదియం ఉమ్మడి జిల్లాలోని పరకాల, ములుగు, భూపాల పల్లి, ఆత్మకూరు, ఏటూరునాగారం, నర్సంపేట, వరంగల్, హనుమకొండ తదితర ప్రాంతాలలో భూమి కంపించింది. ఉదయం 7.27 నిమిషాలకు దాదాపు 3 నుంచి 5 సెకన్ల పాటు భూమి కంపించింది. ఇళ్లల్లోని సామాగ్రి కింద పడ్డాయి. దీంతో ప్రజలు భూయందోళనకు గురయ్యారు. బయటకు పరుగులు తీశారు. మూడు సెకన్ల పాటు కంపించిన భూమి తో ప్రజలు ఆందోళన చెందారు. స్వల్ప కాలమే భూమి కంపించినట్లు కనిపించినా గతంలో ఎన్నడు ఈ ప్రాంతంలో ఇలాంటి అనుభవం ఎదురుకాకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. మంచంపై నిద్రించిన వారికి, కూర్చున్న వారికి కొద్ది సెకన్ల పాటు మిగతా 2లో..

## మేడారం అడవుల్లో సరిగ్గా 96 రోజులకు మిస్టరీ

భూకంపంతో హడలిపోతున్న ప్రజలు

జిల్లా వ్యాప్తంగా ఆందోళన

భవిష్యత్తు విధ్వంసానికి సంకేతాలంటూ ప్రచారం

3 లో




## ములుగు జిల్లా ప్రజలకు ఎట్టకేలకు తీరిన చిరకాల వాంఛ

ఏటూరు నాగారం ఆర్టీసీ డిపో మంజూరుతో ప్రజల హర్షం

మంత్రి సీతక్క కృషికి జిల్లా ప్రజల కృతజ్ఞతలు

తీరనున్న ప్రజా రవాణా కష్టాలు



2 లో



7 లో

అంతర్జాతీయ ప్రమాణాలతో చర్చి నిర్మాణం... అందరినీ

## ఆకట్టుకుంటున్న క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం

చర్చి నిర్మాణంలో అంతా వాలంటీర్లదే శ్రమ

డబ్బు సమకూర్చిందంతా కమర్షియల్ బ్యాంకులే అన్ని లోన్లే

ఒక్కసారి ప్రార్థనలో 30 వేల మంది పైచిలుకు కూర్చునే ఈ మందిర నిర్మాణం వెనుక దేవుడు ఉన్నాడా?

## ఈ పంచాయత్ సైట్ లో ఇబ్బందులు

ఈ పంచాయత్ అసెస్మెంట్ వివరాల్లో

ఇంటి యజమాని తండ్రి లేదా భర్త పేరు ఖాళీగా నమోదు

కొత్త ఇంటి నెంబర్ కోసం కోటి తిప్పలు

ఇల్లు పార్ట్ రిజిస్ట్రేషన్ చేసుకున్నాక కొత్త ఇంటి నెంబర్లకు ఇంటి పన్ను సున్న

6 లో



# చెట్లు కూలడానికి భూకంపానికి ఎలాంటి సంబంధం లేదు



తాడ్వాయి డిసెంబర్ 04మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మ దీవెనలతోనే బుధవారం ఉదయం సంభవించిన భూకంపంతో జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగలేదని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు.బుధవారం సాయంకాలం తాడ్వాయి మండలం లోని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. దర్శించుకున్నారు.అనంతరం మేడారంలోని అమ్మవార్ల పూజారులతో ప్రత్యేక సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 4న దట్టమైన అటవీ ప్రాంతంలో టోర్నోడు కారణంగా వేలాది చెట్లు నేలమట్ట కావడానికి ఈరోజు ఉదయం జరిగిన భూకంపానికి ఇలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. భూమిలో జరిగిన కొన్ని చర్యల వలన భూకంపం వస్తుందని, భూమిపైన జరిగిన కొన్ని చర్యల వలన చెట్లు కూలిపోతాయని తెలిపారు. రెండు సంఘటనలు ములుగు జిల్లాలోని జరగడంతో జిల్లా ప్రజల ఆందోళన చెందుతున్నారని ఇలాంటి సంఘటన జరగడం సహజమని అన్నారు. బుధవారం ఉదయం 7 గంటల 27 నిమిషాల సమయం లో 6 సెకండ్ల నుండి 8 సెకండ్ల మధ్యన భూకంపం సంభవించిందని దీంతో జిల్లాలో జరిగిన నష్ట వివరాలను తెలుసుకోవడం కోసం అన్ని శాఖల





అధికారుల అప్రమత్తం చేయడంతో పాటు పూర్తి వివరాలను తీసుకోవడం జరిగిందని, ఒకచోట పాక్షికంగా ఇల్లు దెబ్బ తిన్నట్లు అధికారులు వివరించారని తెలిపారు. ఈరోజు ఉదయం జరిగిన సంఘటనతో తాను సైతం తన ఇంటి నుండి బయటకు వచ్చానని, ఇలాంటి సంఘటన జరిగిన సమయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అధికారులకు తెలియజేయాలని అన్నారు. కలెక్టర్ వెంట మేడారం ఈవో రాజేందర్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు, అధికారులు పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మో భూకంపం...

మొదటి పేజీ తరువాయి..

అటూ ఇటూ కదిలినట్లు పేర్కొంటున్నారు. దీంతో వారు బయటకి వచ్చి చర్చించుకో వడం కనిపించింది. దాదాపు 20 ఏళ్ల తరువాత ఉమ్మడి జిల్లా లో భూప్రకంపనలు అని ప్రజలు పేర్కొంటున్నారు. అత్యధికంగా ములుగు లో భూకంపం తీవ్రత నమోదు అయింది. భూకంప కేంద్రాన్ని ములుగు జిల్లా తాడ్వాయి మండలం ఐలాపూర్ లో అడవిలో మేడారం జాతర సమీపంలో గుర్తించినట్లు వార్తలు వెలువడినాయి. భూమికి 40 కిలోమీటర్ల లోతులో ప్రకంపనలు నమోదయ్యాయని , దీంతో భూమి ఉపరితలంపైకి స్వల్ప ప్రకపనలు మాత్రమే వచ్చాయనే , ఇదే భూకంపం భూమికి 10 కిలో మీటర్ల లోతులోనే వచ్చి ఉంటే ప్రభావం చాలా ఎక్కువగా ఉండేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

## ములుగు జిల్లా ప్రజలకు

## ఎట్టకేలకు తీరిన చిరకాల వాంఛ



ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 4 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా గిరిజన గ్రామాల ప్రజల రవాణా కష్టాలు ఎట్టకేలకు తీరాయి. ఏటూరు నాగారం బస్సు డిపో మంజూరు చేస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో జిల్లా రవాణా కష్టాలు గట్టెక్కుతాయని ప్రజలు భావిస్తున్నా రు. ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల తర్వాత ఏటూరునా గారం, మంగపేట, తాడువాయి, గోవిందరావుపేట, కన్నాయిగూడెం, వాజేడు తదితర మండలాలకు వెళ్లే ప్రజలకు ఆర్టీసీలో ప్రయాణం ప్రత్యక్ష నరకంగా మారింది. బస్సులో సీటు కోసం నిత్యం కుస్తీలు పడుతూ పెనుగులాడుకోవడం హనుమకొండ బస్టాండ్ లో ములుగు జిల్లా ప్రజలకు సర్వసాధారణం. బస్సుల సంఖ్య కంటే ప్రయాణికుల సంఖ్య మూడు నుండి నాలుగు రెట్ల వరకు అధికంగా ఉండడంతో ఆర్టీసీ బస్సులో ప్రయాణికులకు చుక్కలు కనపడేవి. ఈ నేపథ్యంలో ఏటూరునాగారం బస్ డిపో ఏర్పాటు చేయాలని ఎన్నో ఏళ్లుగా డిమాండ్ కొనసాగుతుంది. గతంలో డిపో మంజూరైన పాలకుల నిర్లక్ష్యం కారణంగా భూపాలపల్లికి వెళ్లిందని విమర్శలు వినిపించాయి. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ప్రత్యేక చొరవతో ఏటూరు నాగారం బస్ డిపో మంజూరు అయింది. ఈ మేరకు బుధవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయగా బుధవారం వారిద్దరిని మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ శాలువాలతో సత్కరించి ములుగు జిల్లా ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రాష్ట్రాలకు అనుసంధానంగా ఉన్న ఏటూరునాగారం ఆర్టీసీ డిపో మంజూరు కావడం వల్ల స్థానికుల చిరకాల వాంఛ నెరవేరిందని తెలిపారు.

# ప్రతి ఒక్కరికి చదువు మూడో కన్నులాంటిది



## విద్యార్థులకు వివేకం కలిగేది చదువు వల్లనే

## సమాజంలో మంచి గుర్తింపు రావాలంటే చదువే మార్గదర్శకం

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలి

## జనగామజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్4,మేజర్ న్యూస్(సూర్య):ప్రతి ఒక్కరికి చదువు మూడో కన్నులాంటిదని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.బుధవారం జనగామ జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్ర పరిధిలోగల కేజీబీవీ,ఆదర్శ పాఠశాలలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శిం చి, ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలల్లోని వంట గదిని పరిశీలిచి పరిశుభ్రతా చర్యలు పాటించాలని సిబ్బందికి సూచించారు. అలాగే వంట సరుకులను పర్యవేక్షించి, కాలాతీతమైన వాటిని మార్చాలని, కుళ్లిన కూరగాయలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించరాదని, విద్యార్థులకు నాణ్యమైన శుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. పాఠశాలల పరిస రాలు, మరుగుదొడ్లు, మూత్రశాలలను పరిశీలించి, ఎప్పటికప్పుడు పరిశు భ్రంగా ఉంచుకోవాలన్నారు.అదే విధంగా పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. చదువు ఎలా సాగుతుంది? అందుకు తగిన ప్రణాళికలను అనుసరిస్తున్నారా అని కలెక్టర్ విద్యార్థులను ఈ సందర్భంగా అడిగారు.అందుకు తాము శ్రద్ధతో ప్రణాళికాబద్ధంగా చదువుతున్నామని విద్యార్థులు కలెక్టర్ కు వివరించారు. అలాగే విద్యార్థుల అభ్యాసన సామర్థ్యా లను పరీక్షించి, వారిలో మరింత ఉత్సాహాన్ని పెంపొందించారు.ఈ క్రమం లో గణితం, హిందీ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రత్యేక తరగతుల్లో ఈ సబ్జెక్టులపై విద్యార్థులు మరింతగా పట్టు సాధించే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.అదే విధంగా లక్ష్య సాధనకు విద్యార్థులు నిరంతరం కృషి చేయాలని, చదువుతోనే అభివృద్ధి అని ఇష్టంగా చదివి పది ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించాలని విద్యార్థులకు సూచించారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

అనంతరం మండలంలోని నమిలిగొండ గ్రామ పంచాయతీ పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా ధాన్యం తేమశాతం, కేంద్రంలో ఆరబోసిన ధాన్యం కుప్పలు, కొనుగోళ్ళ రిజిస్టర్ల వివరాల గురించి ఆరా తీశారు.దొడ్డు, సన్న రకం ధాన్యాన్ని తూకం వేసిన వెంటనే మిల్లులకు తరలించాలని, ఓపీఎంఎస్ లో కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, తద్వారా సకాలంలో కొనుగోలు నగదు రైతుల ఖాతాల్లోకి జమ అవుతుందని తెలిపారు. అలాగే ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ సతీష్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ వినీత్, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఎస్ వో రజిత తదితరులు పాల్గొన్నారు.



# మేడారం అడవుల్లో సరిగ్గా 96 రోజులకు మిస్టరీ

### భూకంపంతో హడలిపోతున్న ప్రజలు

### జిల్లా వ్యాప్తంగా ఆందోళన

### భవిష్యత్తు విధ్వంసానికి సంకేతాలంటూ ప్రచారం




ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 4 (మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ములుగు జిల్లాలో రాకాసి గాలుల వల్ల ఆగస్టు 31న 2 లక్షలకు పైగా దృఢమైన చెట్లు నేలకూలి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించగా బుధవారం మేడారం సమీప అడవుల్లోనే కేంద్ర బిందువుగా భూకంప ప్రకంపనలు భవిష్యత్తు విధ్వంసానికి సంకేతాలంటూ జిల్లా వ్యాప్తంగా ప్రచారం సాగుతుంది. బుధవారం ఉదయం ఏడు గంటల 27 నిమిషాలకు భూమి ఒక్కసారిగా కొన్ని క్షణాలపాటు కనిపించింది కుర్చీలలో మంచాలలో కూర్చున్న వారి శరీరాలు ఒక్కసారిగా ఊగిపోయాయి. పలువురు ఇళ్లలోని వంట సామాగ్రి, వస్తువులు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఏం జరుగుతుందో అర్థం కాని అయోమయ స్థితి నుండి బయటపడకముందే సోషల్ మీడియాలో, వాట్సప్ గ్రూపుల్లో భూప్రకంపం ప్రచారం ప్రజలను మరింత ఆందోళన గురిచేసింది. 1969 లో రాత్రి 8 గంటల సమయంలో ములుగు జిల్లాలో భూ ప్రకంపనలు సంభవించినట్టు సమాచారం గాక సరిగ్గా 55 సంవత్సరాల తర్వాత తిరిగి ఉదయం సమయంలో భూమి కనిపించడం స్థానికులను ఆశ్చర్యానికి ఆందోళనకు గురిచేసింది.

## ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో

## రిలే నిరాహారదీక్ష



భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య: భూపాల్ పల్లి జిల్లా ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకుడు విశారద మహారాజ్ ఆదేశాలు మేరకు బుధవారం డి.ఎస్.పి పార్టీ జిల్లా నాయకులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, మధ్య తరగతి వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ ఈ బీసీ ప్రజలకు విద్య ,వైద్యం, ఉపాధి ,భూమి ,ఇల్లు సాధనకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇదివరకు జిల్లా కలెక్టర్లకు మండల రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు అందించిన ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఈ రిలే నిరాహార దీక్ష చేపట్టినట్టు ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి చిన్న ప్రధాన కార్యదర్శి కుండె రవి, జిల్లా కమిటీ నాయకులు చెన్నూరి నరసింహ, గుండ్ల ఓంకార్, బండారి దశరథం, మోడీకి అశోక్ ,సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్సి లో ప్రపంచ వికలాంగుల దినోత్సవం

పర్వతగిరి (డిసెంబర్ 4 )సూర్య న్యూస్: పర్వతగిరి మండల విద్యా వనరుల కేంద్రం (ఎమ్మార్సి) లో బుధవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం నఈ సందర్భంగా పర్వతగిరి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బహుమతులను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం ప్రోత్సాహ పథకాలు ఇస్తుందని వాటిని విద్యార్థులు వారి తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు, ఐ ఈ ఆర్ పి గై అశోక్ , ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్ శిల్ప, సీ సీ ఓ గారే జయరాజ్ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రోశయ్య వర్ధంతి మహాసభలకు

## తరలివెళ్ళిన ఆర్యవైశ్యులు




జఫర్ గడ్, డిసెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య: ఆంధ్రప్రదేశ్ రాజకీయ ప్రస్థానంలో తనకంటూ ఒక చరిత్ర కలిగిన మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతి మహా సభలకు జఫర్ గడ్ ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు.బుధవారం హైదరాబాద్ లో హైటెక్ సిటీలో ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ ఆధ్వర్యంలో రోశయ్య వర్ధంతి సభలకు జఫర్ గడ్ మండలశాఖ వైశ్య సంఘం అధ్యక్షులు రేవూరి రమేష్ నేతృత్వంలో తరలి వెళ్ళారు.ఈ సందర్భంగా జఫర్ గడ్ ఆర్యవైశ్య సంఘం హాలులో రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు ఈ సందర్భంగా మాట్లాడుచూ రోశయ్య రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు.15 సార్లు అసెంబ్లీలో బడ్జెట్ ను ప్రవేశ పెట్టిన ఘనత రోశయ్యదేనని కొనియాడారు.ఈ కార్యక్రమాంలో జిల్లా జోనల్ చైర్మన్ గందె సోమన్న, బోనగిరి శ్రవణ్ ,దొడ్డ రమేష్ ,శ్రీనివాస్ ,అంచూరి యుగెందర్ దాంశెట్టి సోమేశ్వర్ బజ్జూరి సుధీర్ బజ్జూరి సంతోష్ సంతోష్ శ్రీనివాస్ పూర్ణ చందర్ రాజు శ్రీధర్ రమేష్ అనిల్ వెంకన్న రవి సుదం రాజు రామయ్య హరి శంకర్ పూర్ణచందర్ సంతోష్ పట్టురి కృష్ణ వేణు రాజయ్య, వెళితే వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## భూ ప్రకంపనల సమయంలో

## తాటి చెట్టుపై గీతకార్మికుడు



గీసుగొండ డిసెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య) భూప్రకంపనలు గీసుగొండ మండలంలో అలజడి రేపాయి. ఉదయం 7.27 సమయంలో 5 సెకండ్ల పాటు భూమి కంపించింది. ఏర్పడకుండా వచ్చిన భూ ప్రకంపనలకు ప్రజలు భయాందోళనకు గురై ఇళ్లల్లో నుండి బయటికి పరుగులు తీశారు.భూ ప్రకంపనలతో బంధువుల ఇళ్లకు ఫోన్ చేసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.మండలంలోని ఎలుకుర్తి గ్రామానికి చెందిన గీతకార్మికుడు జంగయ్య భూమి కంపించినప్పుడు తాటి చెట్టుపై ఉన్నానని,ఆ సమయంలో తీవ్ర భయాందోళనకు గురైనట్లు తెలిపారు.

## మానసిక దివ్యాంగులను కంటికి రెప్పలా కాపాడుకోవాలి

### ప్రధాన న్యాయమూర్తి రమేష్ బాబు




వరంగల్ లీగల్: డిసెంబర్ 4: మేజర్ న్యూస్ (సూర్య): మానసిక దివ్యాంగులను కంటికి రెప్పలా కాపాడుకో వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ,న్యాయ సేవ సంస్థ చైర్మన్ సిహెచ్ రమేష్ బాబు అన్నారు. జిల్లా న్యాయ సేవా సంస్థ, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా హనుమకొండ లోని స్పందన మనో వికాస కేంద్రంలో వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయసేవాధికార చట్టం ప్రకారం దివ్యాంగులు ఉచిత న్యాయ సహాయానికి అర్హులని, వారికి ఉచిత న్యాయ సహాయం అందించడానికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఏ అవసరం వచ్చిన తమను సంప్రదించాలన్నారు. వైద్య శిబిరంలో సుమారు 24 మంది మానసిక దివ్యాంగులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హనుమకొండ ,వరంగల్ జిల్లాల న్యాయ సేవా సంస్థల కార్యదర్శులు, న్యాయమూర్తులు క్షమా దేశ్ పాండే, ఎం సాయి కుమార్, వరంగల్ జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. మాదన్మోహన్ , డా. ఎన్. మనోహర్, డా. కె. ప్రహిసీతా, డా. పి. శ్రీదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యా,వైద్యం,ఉపాధి,భూమి,ఇల్లు ఉచితంగా

## ప్రభుత్వం ప్రజలకు అందించాలని ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్




నర్సింహులపేట డిసెంబర్ 4 సూర్యా మేజర్ న్యూస్. విద్య, వైద్యం, ఉపాధి, భూమి,ఇల్లు ప్రభుత్వం ఉచితంగా అందించాలని ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్.గత మూడు రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డా విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నర్సింహులపేట మండల కేంద్రం లో కొమ్ము ఎల్లయ్య మహారాజ్ అధ్యక్షతన మూడవ రోజుగా రిలే నిరాహార దీక్ష విజయవంతంగా కొనసాగుతున్న సందర్భంగా యల్లయ్య మాట్లాడుతూ పేద, మధ్యతరగతి బడుగు బలహీన వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు నాన్యమైన ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు అనే ఈ 5 అంశాలను తక్షణమే ప్రజలకు అందించాలని కోరారు. ఈ రిలే నిరాహారదీక్షకు మాదిగ జాగృతి సంఘం ఎం జె ఎస్ మండల నాయకులు సంఘీభావం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీకాంత్ మహారాజ్, జిల్లా నాయకులు రాంపాక సుధాకర్ మహారాజ్, కేసముద్రం మండల అధ్యక్షులు కొమ్ము రామకృష్ణ మహారాజ్, పడమటిగూడెం గ్రామ అధ్యక్షులు హెచ్ రాజేష్ మహారాజ్, ధర్మరపు కర్నాకర్ మహరాజ్, శ్రీను, రవి, సైదులు, లక్ష్మినారాయణ, యాకన్న, వెంకన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎకో పార్క్ ప్రజలకు ఎంతో ఉపయోగం

### భూపాలపల్లి ఎమ్మెల్యే
### గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ
### జిల్లా కేంద్రంలో ఏకో పార్కు ప్రారంభం



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 04 మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలోని ఏకో పార్క్ స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ ఎకో పార్క్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎమ్మెల్యే భూపాలపల్లి అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి లు ప్రారంభించారు. ప్రజాపాలన, ప్రజా విజయోత్సవ వేడుకల్లో భాగంగా అటవీ శాఖ దినోత్సవాన్ని పురస్కరించుకుని శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, అటవీ అధికారి మొక్కలు నాటారు. అనంతరం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, ఈ స్థలం జిల్లాకు తలమానికమని, రెవెన్యూ భూమి అని అప్పటి అధికారి వ్యక్తిగతంగా ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారని భూ కబ్జా బారినపడకుండా కాపాడమని తెలిపారు. అటవీ భూమి అని తేలడంతో అధికారకంగా ప్రారంభించి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎకో పార్కును అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ భూమి జిల్లాకు చాలా అవసరమని అభివృద్ధి చేయాలనే ఆలోచన నేటితో నేరవేరిందని తెలిపారు.ఈ పార్కును అభివృద్ధి చేసి ప్రజలు వాకింగ్ కోసం అందుబాటులోకి తెస్తామని, అటవీ అధికారులు ఎలాంటి నియమ, నిబంధనలు విధించొద్దని ఆయన సూచించారు. 171 సర్వే నంబర్ లోని ఈ భూమి 774 ఎకరాలున్నట్లు ఆయన తెలిపారు. ప్రయివేట్ వ్యక్తుల చేతిలోకి వెళ్లకుండా ప్రజల కోసం ఉపయోగకరంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఏకో పార్కు విజనియోగంలోకి రావడం చాలా సంతోషమని అన్నారు. ప్రజలు ప్రశాంతమైన పచ్చటి చెట్లు కలిగిన ఆహ్లాదకరమైన వాతావరణంలో వాకింగ్ చేసేందుకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రజాపాలన... ప్రజా విజయోత్సవ వేడుకల్లో బాగంగా నేడు అటవీశాఖ శాఖ కార్యక్రమాలు నిర్వహించాలన్న ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మొక్కలు నాటి ఎకో పార్కును ప్రారంభించుకున్నామని తెలిపారు. డిసెంబర్ 1 నుండి 9వ తేదీ వరకు జరుగనున్న ప్రజాపాలన .. ప్రజా విజయోత్సవ వేడుకలు దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 9వ తేది వరకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ముందడుగు వేసినట్లు తెలిపారు. ప్రజలకు వాకింగ్ ట్రాక్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండేలా పార్కు అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా పార్కు అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.అనంతరం అటవీశాఖ నిర్వహించిన పోటీల్లో వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను ఏమి కావాలను కుంటున్నారని అడుగగా కొందరు విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు కావాలనుకుంటున్నామని తెలిపారు. అమూల్య అనే విద్యార్థి ఎమ్మెల్యే కావాలనేది తన లక్ష్యమని చెప్పగా అభినందించారు. అలాగే అజయ్ అనే విద్యార్థి ఆర్మీలో ఉద్యోగం చేస్తానని చెప్పడంతో అందరూ చప్పట్లతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీవో మంగీలాల్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.





# డిజాస్టర్ నీడ్స్ అసెస్మెంట్ పై అధికారులతో సమావేశం

### జిల్లా కలెక్టర్ డా.సత్య శారద
### జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో
### పి డి ఎల్ ఏ టీం విజిటింగ్ పై అధికారులతో సమీక్ష

వరంగల్ ప్రతినిధి డిసెంబర్4 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో పి డి ఎస్ ఏ టీం విజిటింగ్ పై బుధవారం జిల్లా కలెక్టర్ డా.సత్య శారద సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో పోస్ట్ డిజాస్టర్ నీడ్స్ అసెస్మెంట్(విపత్తు అనంతర అవసరాల అంచనా)పై జిల్లాను సందర్శించడానికి 30 మంది కేంద్ర బృందం గురువారం జిల్లాను సందర్శించనున్నందున సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.కేంద్ర బృందం పర్యటన కై లైసెన్ ఆఫీసర్స్ నియమించుట,రూట్ మ్యాప్,తదితర ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుటకు ఆయా శాఖలతో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 30 మంది కేంద్ర బృందం గురువారం జిల్లాలో పర్యటన సందర్భంగా వారిని 6 టీములుగా విభజించ ఒక్కో టీంకు ఒక్క తాహసిల్దార్,ఎంపీడీవోను లైసెన్ ఆఫీసర్స్ గా నియమించడమైనదని అన్నారు.కేంద్ర బృందం పరిశీలనలో సంబంధిత జిల్లా అధికారులు ,తహసీల్దార్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత మండలాల తాహాసిల్దారులు,సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.








## ముప్పారం ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన కలెక్టర్ ప్రావిణ్య



ధర్మసాగర్ డిసెంబర్ 4 (మేజర్ న్యూస్); ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ను బుధవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ, పాత భవనాల రిపేర్లు, మధ్యాహ్న భోజన పథకము అమలు తీరు, విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారా అంటూ వివిధ అంశాలపై పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో వివిధ భవనాలు మరమ్మతులు చేస్తున్నారని ఆ పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందించాలని ఆమె కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద ఎంఓఎంబి పనులను చేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ రమేష్ రాథోడ్, డి ఆర్ డి ఓ మేన శ్రీను, జిల్లా విద్యాధికారిని వాసంతి, ఎమ్మార్వో సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంపీఓ అఫ్జల్, ఆర్ ఐ అనిత పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్వితీయ వార్షికోత్సవం జరుపుకున్న అయ్యప్ప పరపతి సంఘం



శాయంపేట, డిసెంబర్ 4, ( సూర్య న్యూస్ ) : మండల కేంద్రంలోని అయ్యప్ప పరపతి సంఘం ద్వితీయ వార్షికోత్సవం సంఘ అధ్యక్షులు గురు స్వామి సామల బిక్షపతి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సామల బిక్షపతి మాట్లాడుతూ అయ్యప్ప మాల ధారణ మరియు శబరిమల యాత్ర ఖర్చులు నిమిత్తం సంఘ సభ్యులకు ఒక్కొక్కరికి రూ,,5000 ల చొప్పున 50 మంది సంఘ సభ్యులకు అందజేశారు.పరపతి సంఘం ద్వారా పొదుపు చేసే అయ్యప్ప స్వాములకు అన్ని విధాల సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు దిద్ది రమేష్, కార్యదర్శి బొల్లపెల్లి సదానందం,కోశాధికారి మార్త సుమన్,వినుకొండ రాజ్ కుమార్, బాసాని బాలకృష్ణ, గట్టు కిషన్, గోరంట్ల ప్రశాంత్, వనం రమేష్, శ్రీకాంత్,సంఘ సభ్యులు పాల్గొన్నారు

# యువత భవిష్యత్తుకు ప్రభుత్వం పెద్దపీట

### ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పించాం

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్ 04 మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం యువత భవిష్యత్తుకు పెద్దపీట వేస్తుందని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. యువ వికాసం కార్యక్రమంలో భాగంగా, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి బుధవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రూప్-4కు ఎంపికైన అభ్యర్థులకు పెద్దపల్లి సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేయనున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల మేరకు పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు







చేపట్టిందని తెలిపారు. మన జిల్లా నుండి ఎంపికైన 101 మంది గ్రూప్ 4 అభ్యర్థులను పెద్దపల్లిలో నియామకపు పత్రాలు తీసుకోవడానికి వెళ్లేందుకు మూడు ఉచిత బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరకాలంలో ఇప్పటివరకు 53 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు ఆయన వివరించారు. 10 వేల ఉపాధ్యాయ పోస్టులు, 7,900 వైద్య సిబ్బంది పోస్టులను భర్తీచేసినట్లు తెలిపారు. ఉద్యోగాలు భర్తీకి ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారంగా లక్ష యాభై వేల పోస్టులను భర్తీచేయనున్నట్లు వెల్లడించారు. విద్యా, వైద్యం కీలకమని భావించిన ప్రభుత్వం ఈ రెండు రంగాలను రెండు కళ్లుగా భావించి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఈ సందర్భంగా అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, నోడల్ అధికారి అవినాష్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా

# పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

### గత పాలకుల మోసపూరిత మాటలు విన్న ప్రజలు

### గూడును విప్పి పందిరి వేసుకుని జీవిస్తున్నారు

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల ,డిసెంబర్ 0 4, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.బుధవారం పరకాల మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలలో భాగంగా 18, 19వ వార్డులో అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పర్యటించారు. అనంతరం ప్రజల నుండి వచ్చే వినతులను స్వీకరించి, ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు త్వరిత గతిన చర్యలు చేపట్టి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల మోసపూరిత మాటలు విన్న ప్రజలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామంటే ఉన్న గూడును విప్పి పందిరి వేసుకుని జీవిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండేలా వచ్చే ఐదు సంవత్సరాలలో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తమ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. వక్స్ బోర్డు ప్రాపర్టీలను కాపాడుతామని, వక్స్ బోర్డు నుండి పెన్షన్ ఇప్పించేలా కృషి చేస్తానని తెలిపారు.






పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్టు తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందిస్తామని, ఇది మనందరి ప్రజా ప్రభుత్వం అని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో నాలుగు కుటుంబాలు కూడా ఉన్నాయి, త్వరలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. ఇందుకు ఇటీవల సామాజిక ఆర్థిక కుల గణనన చేసిందన్నారు. ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని వారికి మొదటి ప్రాధాన్యత, శిథిలా వ్యవస్థలో ఉన్న ఇంటికి రెండో ప్రాధాన్యత, ప్రతి ఒక్క అర్హులైన నిరుపేదలందరికీ ఐదు సంవత్సరాలలో ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. పరకాల పట్టణ అభివృద్ధికి ప్రైవేట్ కన్సల్టెన్సీ ద్వారా డిపిఆర్ ను తయారు చేశామని త్వరలో నిర్మాణ పనులు చేపట్టబోతున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మొట్ట మొదటిసారిగా అసెంబ్లీలో పెట్టి ప్రజలకు వివరించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని అన్నారు.రాష్ట్రంలో ఏడు లక్షల కోట్ల అప్పు ఉన్న సంగతి ఏ సందర్భంలో కూడా తెలియజేయలేదు అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరి విషయంలో దరఖాస్తులు స్వీకరించి గ్రామసభలు ఏర్పాటు చేసి గ్రామాలలో ఉన్న వారికి ప్రియారిటి ప్రకారం ఇండ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, కమిషనర్ సుష్మ, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ధర్మసాగర్ లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు

### భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



ధర్మసాగర్ డిసెంబర్ 4 (మేజర్ న్యూస్): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో డీఆర్డీఏ, మహిళా సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ భవనాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య బుధవారం పరిశీలించారు. సహకార శాఖ కు సంబంధించిన భవన సముదాయంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను నెలకొల్పేందుకు నిర్ణయించగా అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను ఆయా శాఖల అధికారులను కలెక్టర్ అడిగితెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు కు అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో మేన శ్రీను, ఎంపీడీవో అనీల్ కుమార్, డీపీఎం జన్ను ప్రకాష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ లోని శ్రీవినాయక రైస్ మిల్లు ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా మిల్లుకు వచ్చిన సన్న, దొడ్డు రకాల ధాన్యం, పట్టిన బియ్యం, ధాన్యం తరలింపు, తేమ శాతం, గన్నీ సంచులు, తదితర వివరాలను అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు, మిల్లులకు తరలింపునకు సంబంధించిన అంశాలను గురించి అధికారులు, నిర్వాహకులకు కలెక్టర్ పలు సలహాలు, సూచనలు చేశారు.

## కొత్తకొండ దేవాలయంలో ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు



భీమదేవరపల్లి డిసెంబర్ 4 మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు ప్రభుత్వ ఆదేశాను సారము దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారముగా ప్రజా పాలనలో భాగంగా విజయోత్సవ కార్యక్రమాలు దేవాలయాలు పూజలు చేసి రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ప్రజా పాలనలో అందరూ బాగుండాలని ప్రతి దేవాలయ అర్చకులు మరియు సిబ్బంది అందరూ సమిష్టిగా పూజా కార్యక్రమాలు నిర్వహించటం జరుగుచున్నది అందులో భాగంగాబుధవారం నాడు శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు తాటికొండ రాజయ్య ఉప ప్రధాన అర్చకులు మొగిలిపాలెం రాంబాబు అర్చకులు రమేష్ వినయ్ శర్మ సందీప్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కాంట్రాక్ట్ పద్ధతిలో సమగ్రశిక్ష లోపనిచేసే ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

### మెసెంజర్ల జిల్లా అధ్యక్షులు యాకయ్య

### ఎంఈఓ రాందాస్‌కు కిసమ్మె నోటీసులు అందించిన ఉద్యోగులు

నెల్లికుదురు డిసెంబర్ 4మేజర్ న్యూస్(సూర్య) గత 15 సంవత్సరాలుగా వివిధ భాగాలలో కాంట్రాక్టు పద్ధతిలో సమగ్ర శిక్షణలో పనిచేస్తున్న ఉద్యోగులనురెగ్యులరైజ్ చేయాలని మెసెంజర్ల జిల్లా అధ్యక్షులు రత్నపురం యాకయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలోమండల విద్యాశాఖ అధికారి ఏ రామదాసు కి ఉద్యోగులు సమ్మె నోటీసులు అందజేశారు.అనంతరం జిల్లా అధ్యక్షులు యాకయ్య మాట్లాడుతూసమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేయాలనిడిసెంబర్ 6, 7 తేదీలలోజిల్లా కేంద్రంలో రిలే నిరాహార దీక్షలుచేపడుతున్నామని అన్నారు.రెండు రోజుల్లో ప్రభుత్వం నుండి స్పందన రానట్లయితేడిసెంబర్ 9 నుండి నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని అన్నారు.విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయడం,అప్పటివరకు మినిమంటైం స్కేల్ అందించి,ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.అప్పటి వరకు వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలోఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ సుధాకర్,కంప్యూటర్ ఆపరేటర్ ఉపేందర్ ,సిఆర్పిలు వీరస్వామి,జే కవిత, బి కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కువగా సంపాదించాలనే కుతూహలంతో సైబర్ నేరగాళ్లకు చిక్కొద్దు

### ఎస్ఐ రమేష్ బాబు



నెల్లికుదురు డిసెంబర్ 4 మేజర్ న్యూస్(సూర్య) ప్రస్తుత సమాజంలో ఒకరి కంటే ఒకరు ఎక్కువగా సంపాదించాలనే కుతూహలంతో సైబర్ నేరగాళ్ల చేతిలో చిక్కుతున్నారని ఎస్సై రమేష్ బాబు అన్నారు.మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలను అరికట్టే ప్రయత్నంలో భాగంగాబుధవారం మండల కేంద్రంలోప్రస్తుతం ఎక్కువగా వాడుతున్న స్మార్ట్ ఫోన్లతోజరిగే ప్రమాదాలను,వాటి నుంచి బయటపడడానికి సూచనలను ఎస్సై సిహెచ్ రమేష్ బాబు ప్రజలకు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళు ఓఎల్ఎక్స్ లో అత్యదికమోసాలు చేస్తున్నారని అన్నారు.మీరు అమ్మకానికిపెట్టిన వస్తువులను కొంటామని,వారి వస్తువులను తక్కువధరలకు అమ్ముతామని పోస్ట్ చేయడంతో వాటిని నమ్మి మోసపోతున్నారని,క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే తమ అకౌంట్లోకి రావలసింది పోయి తమడబ్బులుకట్ అవుతాయని అన్నారు. మనకు తెలియని అపరిచిత నెంబర్ల నుండివచ్చే ఆడియో లేదా వీడియో కాల్స్ లను సంప్రదించవద్దని,అపరిచిత వ్యక్తులు చేసే ప్రకట నలనునమ్మి మోసపూరిత ఆఫర్లకు స్పందించవద్దనిఅన్నారు.క్యూఆర్ కోడ్ ని డబ్బులు పంపడానికి ఉపయోగిస్తారు కానీ డబ్బులు తీసుకోవడానికి కాదని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు.ఒకవేళ పొరపాటున మోసానికి గురైనట్లయితే 1930 నెంబర్ కి సమాచారం అందించిమోసగాళ్లను అరికట్టే ప్రయత్నంలో సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలోపోలీసు సిబ్బంది రవీందర్,యాక సాయిలు,శిరీష,చారీ తదితరులు ఉన్నారు.



# ఈ పంచాయత్ సైట్ లో ఇబ్బందులు

### ఈ పంచాయత్ అసెస్మెంట్ వివరాల్లో
### ఇంటి యజమాని తండ్రి లేదా భర్త పేరు ఖాళీగా నమోదు
### కొత్త ఇంటి నెంబర్ కోసం కోటి తిప్పలు
### ఇల్లు పార్ట్ రిజిస్ట్రేషన్ చేసుకున్నాక
### కొత్త ఇంటి నెంబర్లకు ఇంటి పన్ను సున్న
### పలు ఇబ్బందులతో నడుస్తున్న ఈ పంచాయత్ సైట్
### ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోని పంచాయతీ అధికారులు

ఇనుగుర్తి, డిసెంబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీరాజ్ శాఖకు సంబం ధించిన ఈ పంచాయత్ సైట్ అసంపూర్తి వివరాలతో మరియు పలు ఇబ్బందుల నడుమ నడుస్తుంది.తొలిసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొద్ది సంవత్సరాల లోనే పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలలో ఉన్న ఇంటి యజమానుల వివరాలను ఈ పంచాయత్ సైట్ లో నమోదు చేశారు.ఈ క్రమంలోనే కొంతమంది ఇంటి యజమానుల తండ్రి లేదా భర్త పేర్లు తెలియకపోవడంతో గ్రామస్థాయిలో ఎలాంటి విచారణ చేయకుండా గుడ్డిగా ఆ స్థానాన్ని ఖాళీగా నమోదు చేశారు.దాంతో ఇంటి రిజిస్ట్రేషన్ మరియు బ్యాంకు లోన్ కు సంబంధించి అధికారులకు ఆన్లైన్ ఇంటి అసెస్మెంట్ వివరాలను సమర్పించాలంటే ఖాళీగా నమోదు అయిన స్థానాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా తండ్రి లేదా భర్త పేరు ఫలానా అని



ధ్రువీకరించాల్సి ఉంది.అయితే ఖాళీగా నమోదు అయిన తండ్రి లేదా భర్త పేర్లను కార్యదర్శులు ధ్రువీకరించాలంటే గ్రామస్థాయి లేదా బాధితుడి ఇంటికి వెళ్లి విచారణ చేసి ధృవీకరించాల్సి ఉంటుంది.ఇదంతా కాకుండా అడ్వకేట్ ద్వారా నోటరీలను మరియు ఇతర ధ్రువపత్రాలను సమర్పిస్తేనే సంబంధిత ధ్రువపత్రం జారీ చేస్తున్నారు.ఇది ఇలా ఉండగా



| District | Mahabubabad | Mandal | Kesamudram | Panchayat | Inugurthy |
|---|---|---|---|---|---|

House Tax Assessment Details

| | | | |
|---|---|---|---|
| Assessment No | 505 | Owner | Mamindla Saraiah |
| House No | 2-150/3 | Father/Husband Name | |
| Building Usage | Residential | Exemption | Not Exempted |
| Dt. of Asmt. | 01/12/2016 | Status | Arrears not Paid |
| Court Case | No | Building Classification | Others |

Current Demand Details

| Period From | Period To | House Tax | Library Cess | Drainage Tax | Water Tax | Lighting Tax | Total Amount(Rs |
|---|---|---|---|---|---|---|---|
| 01/04/2024 | 31/03/2025 | 88.00 | 7.00 | 9.00 | 13.00 | 13.00 | 130.00 |

Arrear Details

| Period From | Period To | House Tax | Library Cess | Drainage Tax | Water Tax | Lighting Tax | Total Amount(Rs |
|---|---|---|---|---|---|---|---|
| 01/04/2022 | 01/04/2023 | 84.00 | 7.00 | 29.00 | 29.00 | 29.00 | 178.00 |
| 01/04/0023 | 31/03/0024 | 88.00 | 7.00 | 31.00 | 31.00 | 31.00 | 188.00 |

Total HouseTax Amount to Pay

| | |
|---|---|
| Current Demand Total | 130.00 |
| Arrear Total | 188.00 |
| Total | 318.00 |

Make Payment

Note: If your amount debited from bank account and payment not completed then it will update in 24 H

Collection Details

| Period | Book No./Receipt No. | Dt. of Collection | Arrear Total | Current Total | Total Amount(Rs |
|---|---|---|---|---|---|
| 01/04/2021 TO 31/03/2022 | 88 & 1725 / 1725 | 31/03/2022 | 0.00 | 170.00 | 170.00 |
| 01/04/2020 TO 31/03/2021 | 64 & 316 / 316 | 26/02/2021 | 0.00 | 163.00 | 163.00 |

ఇంకో సమ స్య ఇంటి నెంబర్ ద్వారా పార్ట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తులు రిజిస్ట్రేషన్ ద్వారా కొత్త ఇంటి నెంబర్ ను పొందుతున్నారు.కానీ కొత్తగా జారీ అయినా ఇంటి నెంబర్ కు ఇంటి పన్ను మాత్రం సున్నాగా చూపిస్తుంది.తమ ఇంటిపై ఎలాంటి ఇంటి పన్నులు లేకపోవడంతో ఇంటి యజమానులు కూడా గ్రామపంచాయతీకి ఎలాంటి పన్నులు చెల్లించడం లేదు.దీంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతుంది.కాబట్టి పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన ఈ పంచాయత్ సైట్ లో ఉన్న పలు ఇబ్బందులను తొలగించి ఇంటి యజమానికి సంబంధించిన పూర్తి వివరాలతో నవీకరించాలని బాధితులు కోరుకుంటున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

### విద్యార్థుల అందించే ఆహారం విషయంలో రాజీ పడేది లేదు
### ఎం జె పి పాఠశాలను ఆకస్మిక
### తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి

కమలాపూర్ డిసెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలను హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని, అది తయారు చేయు విధానాన్ని, భోజనం తయారు చేసేందుకు కావలసిన సామాగ్రిని,





కూరగాయలు, వంట నూనె నాణ్యతతో కూడి ఉన్నాయో లేదో నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కల్తీ లేని నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని, పాడైన కూరగాయలను, కల్తీ వంటనూనె ఎట్టి పరిస్థితిలో వినియోగించరాదని, వండిన ఆహారాన్ని ఎక్కువ సమయం నిల్వ ఉంచవద్దని, ఏ పూటకి సరిపడా ఆహారాన్ని ఆ పూటనే వండి విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. భోజనం తయారీ, కూరగాయలు, వంట సామాగ్రి నిల్వ, వాటి నాణ్యత, పరిశుభ్రత తదితర విషయాలపై ప్రిన్సిపాల్ డా. రవీందర్, డిడబ్ల్యూ సరిత బాయి లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికమైన ఆహారం పట్ల ఆకస్మిక తనిఖీ చేపట్టిన జిల్లా జాయింట్ కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసినట్లు పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ తాడూరి రవీందర్ తెలిపారు.

## మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అందని వేతనాలు

### గత మూడు నెలలుగా వేతనాల నిలిపివేత

శాయంపేట, డిసెంబర్ 04,(సూర్య న్యూస్ ) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజన నిర్వాహక కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం టిఫిన్ కూడా అందజేయాలని తెలిపారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మూడు నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తమ గోడును వెళ్ల బోసుకున్నారు.ప్రభుత్వం నాణ్యతతో కూడిన ఆహారం అందించాలని చెప్తుందని, ధరలు పెరిగిన కారణంగా ఖర్చులు బాగా పెరిగి గతంలో రూ,, 5 ఉన్న కోడిగుడ్డు రూ,, 7అయిందని,కూరగాయల రేట్లు కూడా గతం కంటే ఎక్కువగా ఉండటంతో అప్పులు తెచ్చి విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాల్సి వస్తున్నదని తమ కష్టాలను తెలిపారు . మధ్యాహ్న భోజనం ప్రారంభమైనప్పటి నుండి



ప్రభుత్వం అందాల్సిన వంటగ్యాస్,గిన్నెలు అందించలేదన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని వేడుకున్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో చర్చి నిర్మాణం...

# అందరినీ ఆకట్టుకుంటున్న క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం



ధర్మసాగర్ డిసెంబర్ 3 (మేయర్ న్యూస్); అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం చూపరులను ఆకట్టుకోవడంతో పాటు ఒక్క ప్రార్థనలోనే 30 నుండి 40వేల మంది భక్తులు కూర్చోగలుగుతారని నిర్వాహకులు తెలియజేస్తున్నారు. ఈ నిర్మాణంలో కర్త ,కర్మ, క్రియ అన్ని డాక్టర్ సంఘాల పాల్సన్ రాజుకే దక్కుతాయి అంటున్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల కుటుంబంలో మొదటి సంతానంగా ఉన్న పాల్సన్ రాజు పదవ తరగతిలోనే పాఠశాల విద్యను వదిలిపెట్టారు. ఏసుక్రీస్తు పై, మరియ మాత పై ఉన్న మక్కువతో చర్చికి వెళ్తూ ఫాదర్ లను ఆకట్టుకున్నాడు. దేవుడి మార్గంలో ( సన్మార్గంలో) నడుస్తున్న యువకుడిని చూసిన అప్పటి ఫాదర్ విజయ్ కుమార్ చేరదీయడంతో కరుణాపురం వచ్చాడు. తొలుత హాస్టల్లో వార్డెన్ గా చేరి విధులు నిర్వహించేవాడు. హాస్టల్ విద్యార్థులకు ప్రార్థన చేస్తూ స్వస్థత వరం అంటే ఇలా ఉంటుందా అన్న చందంగా అందరిచే మననలు, విమర్శలు ఎదుర్కొనే స్థాయికి ఎదిగాడు. క్రమంగా చర్చిలోనే ప్రార్థన చేస్తున్న క్రమంలో హుండీలో డబ్బులు వేయాలా వద్దా ఆ డబ్బులు ఎవరికి చెందుతాయనే చిన్న అంశంతో రోమన్ క్యాథలిక్ చర్చ్ నుండి గెంటి వేయబడి న తాను నేడు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చే ప్రార్థనా మందిరాన్ని నిర్మించాడు. 2004 డిసెంబర్ 20 తేదీన పాత మందిరానికి రాకూడదన్న ఆంక్షలు పెట్టడంతో ఆలయం నిర్మించాలన్న కోరిక ప్రారంభమైన నేడు డాక్టర్ రేటుగా గుర్తుకుపొందే దశకు చేరుకున్నాడు. తన చరిత్ర ఇలా ఉంటే మందిరం చరిత్ర మరొకలా ఉంది. మందరానికి సంబంధించిన పునాదులు తీయడం మొదలుకొని చర్చి నిర్మాణం వరకు అంతా ప్రార్థన పూర్వకంగానే జరిగిందని తెలిపారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ దేవాలయం నిర్మాణానికి దర్శనమిచ్చే ఆర్చి గేటు డిజైన్ మొదలుకొని చర్చి మొత్తం వివిధ ప్రాంతాల్లో పనిచేసే ఆర్కిటెక్చర్స్ ద్వారా నిర్మితమైంది. ఇటుకలు, రాయి, రాడ్డు, సిమెంటు స్థానిక దాతలు ప్రార్థనాపరులు చర్చికి వచ్చే విశ్వాసులు కొంతమేరకు ఉచితంగా ఇచ్చారని తెలిపారు. 2004 డిసెంబర్లో మొదలైన ఈ పనులు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. దాదాపు 20 సంవత్సరాల పాటు శ్రమించి మహాద్భుత కట్టడాన్ని నిర్మించారు. ఈ నిర్మాణం చాలా ఖర్చుతో కూడింది ఈ ఈ మందిర నిర్మాణం సమేట్రికల్(సౌష్టవ నిర్మాణం) గా ఉంటుంది .నాలుగు వైపులా ఒకే తీరుగా ఉండి నాలుగు వైపుల నుండి మందిరంలోనికి ప్రవేశించడానికి చుట్టూ 20 అడుగుల విశాలమైన కారిడార్ ఉంటుంది. మందిరం లోపటికి ప్రవేశించగానే కుడి ఎడమల వైపు నుండి నాలుగు దిక్కుల మొదటి అంతస్తులోకి వెళ్ళటానికి రాంప్ లను నిర్మించారు వీటి ఎత్తు 18 ఫీట్లు, వెడల్పు 9 ఫీట్లు విశాలమైన టేకుతో చేయబడిన మూడు ప్రధాన ద్వారములు నిర్మించారు. మందిరంలో ప్రవేశించినప్పుడు 120 అడుగుల వెడల్పు మరియు 60 అడుగుల ఎత్తు కలిగిన డూమ్ ఉంటుంది. దీనిపై శిలువ ఆకారం ఉంటుంది 80 అడుగుల వెడల్పు 40 అడుగుల పొడవు ఉన్న ప్రసంగ వేదిక అత్యంత అద్భుతంగా నిర్మించారు. పిల్లర్లను పోస్ట్ టెన్షన్ సిస్టం ఈ టెక్నాలజీ బీముల్లో ఉండటం ద్వారా ఆకారం బట్టి పెద్ద పైపులు అమర్చి ప్రత్యేక పదార్థం చే లావు ఉండే వైర్లు అమర్చి బీమ్ వేసిన తర్వాత మిషన్ల ద్వారా వైర్లు గట్టిగా బిగించడంతో



భీం సైజు వేయాల్సిన దానికంటే తగ్గుతుందని తెలిపారు. అమెరికాలోని సీఎస్టీ డూమ్స్ నిర్మించిన నిర్మాణంపై అధ్యయనం చేసి వారి అనుబంధ సంస్థలైన టెంక రోల్ టై ముంబై నుంచి సంప్రదించి డూమ్స్ ప్రత్యేకంగా నిర్మించినట్లు తెలిపారు. ఈ డూమ్ ల నిర్మాణం అల్యూమినియం తో తయారు చేయబడింది వీటిని జియో డేసి క్ డూమ్స్ అని పిలుస్తారు ఇది ఎక్కువ కాలం మనికగా ఉంటూ ఇలాంటి వాతావరణాన్ని తట్టుకునే శక్తి ఉండి తుప్పు పట్టకుండా ఉండటం పాటు తక్కువ బరువు గలదిగా ఉంటుందని తెలిపారు. చర్చి నిర్మాణంలో ప్రత్యేకంగా ఆకర్షించే గుమ్మటా లు కేరళ నుండి తెప్పించిన పే టేర్రకోట టైల్స్ తో 12 గుమ్మటాలను అలంకరించారు. ఈ గుమటాలపై అపోస్తులను సూచిస్తాయని తెలిపారు చర్చిలో వేసిన బండపై అనేక ప్రాంతాలు తిరిగి చివరకు తమిళనాడు వెళ్ళి మధుకాన్ గ్రాండ్ ద్వారా కాలోనియల్ వైట్ కలునియల్ గోల్ శివకాశి లేదా ఫినిష్ వేయించి క్యాలిడేర్లు వాడినట్లు తెలిపారు. ప్రధాన డోర్లను టేకుతో చేయించుకున్న పాటు నగిసి పనులను ఉత్తరప్రదేశ్ నుండి పిలిపించి వారితో ప్రత్యేకంగా తలుపులపై దేవుని దూతలు మందసంపెట్టే వేయించి తండ్రి దూరంగా పేరు పెట్టినట్లు తెలిపారు పడమర వైపు ఉన్న ద్వారమునకు ఒలీవ చెట్టు పక్షిరాజు చెక్కించి పరిశుద్ధాత్మ ద్వారామని తలుపు చెక్కలకు చుట్టూ ఇత్తడితో డిజైన్ అమర్చి చేశారు. ఒక్కో తలుపు ఎత్తు 18 ఫీట్లు వెడల్పు 9 ఫీట్లు రెండు రెక్కలు కలిగిన మందిరంలో ప్రవేశించి వారికి ఒకేలాగా మూడు



ద్వారాలు కనిపిస్తాయి. చర్చి ఆవరణలో దర్శనమిచ్చే సిమెంటు పిల్లలను చుట్టూ ప్రత్యేకంగా చైనా దేశం నుండి తెప్పించిన ఇత్తడి క్లానింగ్ ద్వారా చక్కని డిజైన్లను వేయించారు. ఈ డిజైన్ లో ద్రాక్ష ,దానిమ్మ ఒలివ, ఖర్జూర చెట్టు యొక్క డిజైన్లు పిల్లర్ లకు వేయించడానికి దాదాపు సంవత్సర కాలం పట్టిందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ మందిరం చుట్టూ గల కిటికీలకు స్టైన్ గ్లాస్ ను వినియోగించి చక్కటి చిత్రాలను ప్రదర్శించే డిజైన్స్ వేశారు. ఈ కిటికీలు 6 ఫీట్ల వెడల్పు, 12 ఫీట్ల ఎత్తు కారిడార్ చుట్టూ ఉండగా 6 ఫీట్ల పరిమాణం కలిగిన 32 గుండ్రాలలో స్టైన్డ్ గ్లాస్ ద్వారా అమర్చారు. ఈ అద్దాలను కేరళ వారు డిజైన్ చేసిన అనేక చిత్రాలు దర్శనమిస్తాయి. చర్చి నిర్మాణంలో భద్రత ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. మందిర ప్రాంగణం లోపల సీసీ కెమెరాలు అమర్చి వాటిని ఎప్పటికప్పుడు వాచ్ చేస్తుంటారు. విద్యుత్ వినియోగానికై 315 కేవీ ట్రాన్స్ఫార్మర్ను పెట్టారు. దాంతోపాటు విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా ఉండేలాగున జనరేటర్ సదుపాయం ఇచ్చారు. మెరుపులు భారీ శబ్దాలు నుండి వచ్చే శబ్ద కాలుష్య నివారణకై సేఫ్టీ సిస్టం అమర్చారు. అలాగే అగ్నిమాపక శాఖ వారిచ్చిన సూచన ప్రకారం ఫైర్ సేఫ్టీ విధానాన్ని అమర్చారు. ఒకే ప్రార్థనలో 30 నుండి 40 వేల మంది కూర్చునే సామర్థ్యం గల ఈ చర్చి నిర్మాణం చేపించినందుకుగాను ఎంతో సేవకులు డాక్టర్ పాల్సన్ రాజు వారి బృందాన్ని క్రైస్తవులంతా బలపరుస్తున్నారు. ఈ కరుణాపురం ప్రాంతంలో ఫాదర్ కొలంబో చేసిన దాంతో పోలిస్తే తక్కువే అయినప్పటికీ తనలాగే పని చేస్తున్నాడు అనే ప్రశంసలు డాక్టర్ పాల్సన్ రాజు పొందుతున్నాడు. భవిష్యత్ తరాల వారికి ఉపయోగపడేలా గెస్సేమనే వేదాంత కళాశాల, క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం, గెచ్చమని ప్రార్థన మందిరం, క్రీస్తు జ్యోతి సువార్త పరిచర్య, యేసుప్రభు అనే గ్రామీణ పరిచర్య, క్రీస్తు కిరణాలు వంటి టీవీ పరిచర్యలు అందిస్తున్నట్లు తెలిపారు. క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరంలో జనవరిలో స్త్రీల కూడిక ఫిబ్రవరిలో విద్యార్థులకు ప్రార్థనలు ఏప్రిల్ లో 12 మంది శిష్యుల పాదములు కడుగుట మే 3 ,4, 5 ,6 తేదీల్లో క్రీస్తు జ్యోతి ప్రార్థన పండుగలు జూన్లో విబీఎస్ అక్టోబర్లో యవనస్తుల ప్రార్థనా కూడికలు, డిసెంబర్ మాసంలో క్రిస్మస్ ఆరాధనలతో సంవత్సరం సెలబ్రేషన్స్ చేసుకుంటామని నిర్వాహకులు తెలియజేశారు.

# ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

వరంగల్ డిసెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య): గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధి లోని వరంగల్ తూర్పు నియోజకవర్గం





వరంగల్ లో ఓసిటీ లోని క్యాంపు కార్యాలయం లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారు లతో మాట్లాడి వారి సమస్యలను సకాలం లో పూర్తిచేయాలని, అధికారులను ఆదేశించారు. పలువురి వినతులను అక్కడికక్కడే పరిష్కరిం



చారు. ప్రజల శ్రేయస్సే పరమావధి గా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పునరుద్ఘాటించారు. అత్యవసరమైనవారు తనను ఏ సమయం లో నైనా కలవవచ్చని కొండా మురళి ప్రజలకు సూచించారు. ఓ సిటీ క్యాంప్ కార్యాలయం లో హనుమకొండ రామ్ నగర్ లో తమ సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో వుంటారని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజలకు స్పష్టం చేశారు.

# జాయింట్ సర్వే ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

## అటవీ ప్రాంతంలోకి రైతులు వెళ్లకూడదు రైతుల భూముల్లోకి ఫారెస్ట్ వారు రాకూడదు

ధర్మసాగర్ డిసెంబర్ 4 (మేజర్ న్యూస్); ధర్మసాగర్ మండలం దేవునూరు ముప్పారం గ్రామాల్లో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న జాయింట్ సర్వే ను బుధవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సర్వేలో ప్రజలకు తెలియాల్సింది అటవీ ప్రాంత భూములను ప్రజలు అన్యాక్రాంతం చేసుకోరాదని, ప్రజల కుండబడిన పట్టాలను కాదని ఫారెస్ట్ వారు ఆక్రమించకూడదని తెలిపారు.గత కొన్ని రోజులుగా ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు జాయింట్ గా నిర్వహిస్తున్న సర్వే ఎంతవరకు జరిగింది ఎన్ని హద్దులు నిర్ణయించారు. నిర్ణయించిన హద్దులకు రంగులు వేయాల్సిందిగా ఆమె సూచించారు. గత కొన్ని రోజులుగా జరుగుతున్న సర్వేలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని ఉత్సాహం గల వారంతా ఈ సర్వే జరుగుతున్న ప్రాంతానికి రాగా మీరంతా ఎవరు మీ భూములు ఎక్కడ ఉన్నాయి అని కలెక్టర్ అని ప్రశ్నించారు. వచ్చిన రైతులంతా దేవునూర్ గ్రామానికి చెందిన వారిని గ్రహించిన కలెక్టర్ మీ భూములు మీకే ఉంటాయి మీ భూములను ఎవరూ లాక్కోకూడదని ఉద్దేశం గానే ఈ సర్వే నిర్వహిస్తున్నామని రైతులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. దేవనూరు గుట్టల్లో సర్వే చేసినట్లయితే వారికి చెందిన భూములు వారికే ఉండేలా చూడాలని ఎమ్మార్వో ను కోరారు. 213, 214 సర్వే నెంబర్లు మాత్రమే సర్వే చేయడం జరిగిందని అధికారులు కలెక్టర్ తెలిపారు. సర్వే చేసిన భూమి ప్రస్తుతమున్న భూమికి తేడాలు ఉన్నాయని ఫారెస్ట్ అధికారులు కలెక్టర్కు తెలియజేయగా ముప్పారం శివారులో గల నంబర్లను 247 పూర్తిస్థాయిలో సర్వే చేయాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం చూపెడుతున్న అటవీ భూమి





ముప్పారం శివారులోని ఆ భూమిని కలిపినట్లయితే ఇక్కడ భూమి ఉండదన్న విషయాన్ని ఫారెస్ట్ అధికారులు కలెక్టర్ కు తెలియజేశారు. సర్వే లేని చేసిన భూములు మాత్రం ఎక్కడికి పోవాలి ఎవరూ టెన్షన్ పడరాదని ప్రభుత్వ భూమిని ఎవరు ఆక్రమించుకోలేరని అయితే ఆక్రమణ జరిగితే చూస్తూ ఊరుకోమని అన్నారు. ఫారెస్ట్ వారి గతంలో కోరిన విధంగానే అటవీ ప్రాంత భూములను సైతం రక్షించాలని ఆమె అన్నారు.

అడవిలోకి రైతులు వెళ్లదు రైతుల భూములకు ఫారెస్ట్ వారు వెళ్ళద్దు

అడవి భూముల సర్వేలో రైతులకు ఫారెస్ట్ అధికారులకు నడుస్తున్న ఉమ్మడి సర్వేలు ఇదే చివరిసారి కావాలని కలెక్టర్ ప్రావిణ్య కోరారు. ముప్పారం గ్రామంలో నిర్వహిస్తున్న ఈ సర్వేపై స్థానిక రైతులు ఎంతమంది వచ్చారని ఆమె ఆరా తీశారు. ముప్పారం గ్రామానికి చెందిన రైతులు ఎవరు హాజరుకాకపోవడం పై కలెక్టర్ ఆల తీశారు. భూముల సర్వే చేస్తున్న విషయం తెలుసుకున్న దేవనూరు రైతులు కలెక్టర్ కలవడంతో కలెక్టర్ వారితో మాట్లాడారు. అడవి భూములను సంరక్షించుకుంటూనే రైతులకు న్యాయం



జరిగేలా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆమె అధికారుల నుదేశించి అన్నారు. 1967లో ఫారెస్ట్ వారి కోరిన విధంగానే 3750 ఎకరాల విస్తీర్ణం కల భూమిని అందరం కలిసి సంరక్షిద్దామని కోరారు. దేవునూర్ గ్రామానికి చెందిన రైతుల సమస్యను ఎలా పరిష్కరించాలని కలెక్టర్ మండల అధికారులు కోరగా దేవునూర్ రైతులంతా 531, 536 సర్వేనెంబర్ లో పట్టాలు కలిగి ఉన్నారని, ఆ భూమంతా ఫారెస్ట్ వారిదేనని కలెక్టర్కు తెలియజేశారు. ఈ విషయంలో కలెక్టర్ దేవునూర్ రైతులకు పట్టాలు 415 సర్వే నంబర్ లో ఉన్నట్లయితే ఆ భూమి ఎవరికి చెందుతుందని ప్రశ్నించగా ఆ భూమంతా ప్రభుత్వానికి చెందినదే అని అధికారులు తెలియజేశారు. ఈ రైతుల భూ సమస్యను పిఓటి కింద చూపిస్తూ ప్రస్తుతం సాగు చేసుకుంటున్న అర్హులైన వారందరికీ పట్టాలిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ భూముల్లో పట్టాలు కలిగిన వారు న్యాయంగా సాగు చేస్తూ ఉన్నవారికి మాత్రమే చందన చూస్తామని అన్నారు. ఇలాంటి భూములు అమ్మకాలు జరపరాదని అమ్మినా కొన్న నెరవే అన్న విషయాలను గుర్తుంచుకోవాలని ఆమె సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ రమేష్ రాథోడ్, డి ఆర్ డి ఓ మేన శ్రీనివాస్, ఫారెస్ట్ రేంజ్ అధికారి బిక్షపతి, ఎమ్మార్వో సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ధర్మసాగర్ సీఐ ప్రవీణ్, ఆర్ ఐ అనిత, సర్వేయర్ సురేందర్ ,ఫారెస్ట్ అధికారులు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మోహన్ ,బీట్ ఆఫీసర్ రతన్ లాల్ తదితరులు ఉన్నారు.

## యువవికాసం సదస్సుకు గ్రూప్ 4 అభ్యర్థులు

### జెండా ఊపి బస్సు ను ప్రారంభించిన అదనపు కలెక్టర్




వరంగల్ ప్రతినిధి డిసెంబర్4 మేజర్ న్యూస్(సూర్య): ప్రజపాలన విజయోత్సవాల కార్యక్రమాలలో భాగంగా 4వ రోజు పెద్దపెల్లి లో జరిగే యువవికాసం సదస్సులో జిల్లా నుండి గ్రూప్ 4 లో ఎంపికైన 149 అభ్యర్థులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు స్వీకరించుటకు బుధవారం వరంగల్ జిల్లా కేంద్రం నుండి పెద్దపల్లికి బయలుదేరుతున్న బస్సులను వరంగల్ కలెక్టరేట్ వద్ద జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఆదనవు కలెక్టర్ సంధ్యా రాణి,డిఆర్ఓ విజయలక్ష్మి, ఏవో శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల రాక సందర్భంగా భారీ ఏర్పాట్లు చేయాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 04 మేజర్ న్యూస్: ఈ నెల 7న రాష్ట్ర మంత్రులు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రజాపాలన విజయోత్సవ సభలో పాల్గొననున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేయనున్న ప్రజాపాలన.. ప్రజా విజయోత్సవ సభాస్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రజా విజయోత్సవ సభ నిర్వహణకు స్టేజి, ప్రజలు కూర్చోడానికి కుర్చీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. స్టేజి ఏర్పాట్లను ఆర్ అండ్ బీ అధికారులు పర్యవేక్షించి, పూర్తి స్థాయి నివేదిక అందజేయాలని సూచించారు. సభకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సభాప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ అధికారులకు స్పష్టమైన సూచనలు






చేశారు. వ్యర్థాలు లేకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓకు సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఆర్వో శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులతో పాటు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పక్షాలు పనిగట్టుకుని విష ప్రచారం చేస్తున్నాయి

**15 మాసాల్లో అభివృద్ధి పనులకు 1000 కోట్లు మంజూరు చేయిస్తా**

**నియోజకవర్గ ప్రజల కొరకు నేను ఎంత చేసినా తక్కువే**

**కిషన్ రెడ్డి తెలంగాణాకు కేంద్రం నుంచి తెచ్చింది ఏమి లేదు**

**మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘనపూర్,డిసెంబర్4,మేజర్ న్యూస్(సూర్య): రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై ప్రతి పక్షాలు పనిగట్టుకుని విషప్రచారం చేస్తున్నాయని మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. బుధవారంజనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మీ,సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరై చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్య దళారులు లేకుండా దరఖాస్తు చేసుకున్న నెలరోజుల్లోనే కల్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్కులు లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. స్టేషన్ ఘనపూర్ మండలానికి చెందిన 20మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 20లక్షల 02 వేల 320 రూపాయల విలువ గల చెక్కులను అలాగే 37మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 11లక్షల 24వేల 500 రూపాయల విలువగల చెక్కులను అందజేయడం జరిగిందని వివరించారు.గతంలో ఎన్నడూ లేని విధంగాగడిచిన సంవత్సరం నుండి కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఎల్ వోసి ల ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే గా ఎన్నికై మంగళవారం వరకు సంవత్సరం పూర్తి చేసుకొని నేడు రెండవ సంవత్సరంలో అడుగు పెట్టానని నమ్మకంతో తనను ఆదరించి ఆశీర్వదించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల ఋణం తీర్చుకోలేనిదని ఎంత చేసినా తక్కువే అని అన్నారు.ఈ సంవత్సర కాలంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గంలో నియోజకవర్గ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు 200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు 45కోట్లతో 100పడకల అస్పత్రి నిర్మాణం. నియోజకవర్గ కేంద్రం రెవిన్యూ డివిజన్ గా అప్ గ్రేడ్ అయినప్పటికీ చాలా కార్యాలయాలకు స్వంత భవనాలు లేవని అందుకోసం 26కోట్లతో ఇంటిగ్రేటెడ్ డివిజినల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణం. నియోజకవర్గ రైతులకు రెండు పంటలకు సాగు నీరు అందించడానికి 148కోట్లతో ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ మెయిన్ కెనాల్ సిసి లైనింగ్ నిర్మాణం. నియోజకవర్గ కేంద్రంలో 30కోట్లతో డిగ్రీ కళాశాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించిందని కానీ పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు అధికంగా ఉన్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి అదనంగా మరో 1500 కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరగానే మొత్తం 5000వేల ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చారని



ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున 250కోట్లతో 5000వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మంజూరైనట్లు లెక్క అని పేర్కొన్నారు. ఏడాది కాలంలో నియోజకవర్గంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఎల్ వోసి ల ద్వారా లబ్ధిదారులకు 20కోట్ల ఆర్థిక సహాయం అందజేశామని 10కోట్ల రూపాయలతో కమ్యూనిటీ హాల్స్, గ్రామ పంచాయతీ భవనాలు, సిసి రోడ్లు ,15కోట్లతో ఘనపూర్ నుంచి తాటికొండ మీదుగా మల్లన్నగండి వరకు పీ.ఆర్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. మొత్తం 745కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు తీసుకువచ్చానని త్వరలోనే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇంకా ఆర్ అండ్ బీ శాఖ నుండి 125కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ నుండి 120 కోట్లు, చిల్పూర్, వేలేరు మండల తహసీల్దార్ కార్యాలయల నిర్మాణానికి మంజూరు రావాల్సి ఉందని, 2025 మార్చి 31 వరకు 1000 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంజూరు తీసుకువచ్చే బాధ్యత తనదని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు.సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి డిసెంబర్ 7నాటికి సంవత్సరం పూర్తి అవుతుందని, ఈ సంవత్సర కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మూడు అద్భుత విజయాలు సాధించిందన్నారు. కానీ ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీపై విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. అధికారం కోల్పోయమని బీఆర్ఎస్ పార్టీ, అధికారంలోకి రావాలని బీజేపీ పార్టీలు అసత్యాలు, తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలను సాక్ష్యాలతో నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. అందులో మొదటిది వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని రాష్ట్రంలో ఒక్క ఖరీఫ్ సీజన్ లోనే 66లక్షల 70వేల ఎకరాలలో వరి సాగు చేసి 1కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల దన్యాన్ని పండించినట్లు ఇది ఆల్ టైం రికార్డ్ అని వెల్లడించారు. కాళేశ్వరం నీళ్లు లేకుండానే ఇంత పెద్ద ఎత్తున వరి ధాన్యం పంట దిగుబడి సాధించామని ఇది కదా కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయం. రెండవది ఒక ఏడాదిలోనే 25లక్షల 35వేల 964మంది రైతులకు 20వేల 617కోట్ల పంట రుణాలను మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఇది నిజం కదా అని ప్రశ్నించారు. మూడవది ఒక సంవత్సరంలోనే 55వేల 143 ఉద్యోగ నియామకాలు చేసిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనని వెల్లడించారు. ఈ మూడింటిలో ఏ ఒక్కటీ నిజం కాకపోయినా క్షమాపణలు చెప్పడానికి సిద్ధం అని అన్నారు. ప్రతిపక్షాలు మంచిని స్వాగతించాల్సింది పోయి ప్రతీ దానిని రాజకీయం చేయడం తగదని హితవు పలికారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉండి తెలంగాణకు చేసింది ఏమిటని ప్రశ్నించారు. ప్రతీ రోజు మీడియా సమావేశాలు పెట్టడం ప్రభుత్వంపై ఆరోపణలు, నిందలు వేయడమే పనిగా పెట్టుకున్నారని ఏద్దేవా చేశారు. బీజేపీ ప్రభుత్వం గత 11ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమి లేదని, అసలు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నరేంద్ర మోడీకి, కిషన్ రెడ్డికి ఇష్టం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్న పాలన ప్రజా పాలన కావున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ జాలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,తహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీఓ విజయశ్రీ, మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ మాచర్ల కుమారస్వామి,జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, మారపాక వసంత్,నీల వెంకటేశ్వర్లు,కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సింగపురం వెంకటయ్య,జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,బెలిదె వెంకన్న,బూర్ల శంకర్,తెల్లాకుల రామకృష్ణ,తోట సత్యం,ఆర్ ఐ రవీందర్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవుల కొరకు వెంపర్లాడుతున్న కడియం శ్రీహరి

**ఆరు గ్యారెంటీలు అరవై ఆరు అబద్దాలు**

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె విజయరామారావు**

స్టేషన్ ఘనపూర్,డిసెంబర్ 4,మేజర్ న్యూస్(సూర్య):కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలలో ఆరుగ్యారంటీలుఅన్ని అబద్ధాలే అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె విజయరామారావు విమర్శించారు.అమలు కానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీజేపీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ వద్దనుంచి శివాజీ చౌక్ వరకు బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా విజయరామారావు మాట్లాడుతూఎన్నికల సమయంలో రైతు పండించిన వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తాని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కేవలం సన్న వడ్లకే బోనస్ ఇస్తానని చెప్పడం హాస్యాస్పదమన్నారు.అదేవిధంగా నిరుద్యోగ భృతి,4000 వేల పింఛన్,మహిళలకు నెలకు 25 వేలు, రైతులకు,కవులు రైతులకు 15 వేల రైతు బంధు, ఎస్సీ,ఎస్టీ లకు 12 లక్షలు,ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాని చెప్పిన సీఎం ఇంతవరకు ఏమి చెయ్యలేదని ఎద్దేవాచేశారు.ఇచ్చినహామీలను నెరవేర్చాలని,దొడ్డు వడ్లకు 500



బోనస్ అందించాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరిఅభివృద్ధి కొరకు కాదని సొంత ప్రయోజనాల గురించి పార్టీ మారడం జరిగిందన్నారు.గత ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని అన్నారు.కడియం పదవుల కోసం వెంపర్లాడుతున్నాడని నియోజకవర్గంలో ఆయన చేసిన అభివృద్ధిఏమి లేదని విమర్శించారు .ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంటరి కో కన్వీనర్ ఇనుగాల యుగేందర్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, బొజ్జపల్లి సుభాష్,స్టేషన్ ఘనపూర్ అసెంబ్లీ కన్వీనర్ ఐలోని అంజి రెడ్డి,స్టేషన్ ఘనపూర్ మండలాధ్యక్షుడు సట్ల వెంకటరమణ, చిల్పూర్ మండలాధ్యక్షుడు గంటే ఉపేందర్,మండల ప్రధాన కార్యదర్శి బూర్ల విష్ణు, రాజునాయక్,ఓబీసీ జిల్లా అధ్యక్షుడు బాల్నే శ్రీనివాస్,కందిమల్ల కృష్ణమూర్తి, చిల్పూర్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రజనీకర్, బీజేవైఎం జిల్లా నాయకుడు కొలనుపాక శరత్ కుమార్, మండలాధ్యక్షుడు రాజేష్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా నాయకుడు రడపక ప్రదీప్,నాయకుడు తౌటి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే రేవూరి

కాంగ్రెస్ పార్టీ చెప్పిందే చేస్తది చేసేదే చెప్తుంది

ఈ నెల 7న మెగా టెక్స్ టైల్ పార్కు కు రానున్న మంత్రి శ్రీధర్ బాబు

863 మంది రైతులకు ఇళ్ల పట్టాల పంపిణీ చేయనున్న మంత్రి

ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఘనత కాంగ్రెస్ దే

సీఎం ను విమర్శించే స్థాయి ఎర్రబెల్లికి లేదు

పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురా రెడ్డి

గీసుగొండ డిసెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య): రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురా రెడ్డి అన్నారు.బుధవారం కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన విలేకరుల సమావేశం జరిగింది. సమావేశంలో పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి మాట్లాడుతూ రైతును రాజు చేయడమే లక్ష్యంగా,వ్యవసా యాన్ని పండుగ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాని దేనన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో 21 వేల కోట్లకు బదులు 7వేల కోట్లు ఇచ్చిందని,అవి వడ్డీలకే సరిపోయిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏక కాలంలో రైతులకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు.రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి మద్దతు ధరకు ధాన్యాన్ని సేకరించిందని, రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తున్నామని అన్నారు.సన్నరకం ధాన్యం సాగు చేసిన రైతులకు అదనంగా క్వింటాల్కు రూ.500 అంది స్తున్నట్లు చెప్పారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పులు చేసి,రాష్ట్రాన్ని దివాలా తీసిందని ఆరోపించారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అహర్నిశలు కష్టపడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని అన్నారు.

ఆత్మకూరులో 25 ఎకరాల్లో 100 కోట్లతో కార్పొరేట్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. రైతులకు పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని అన్నారు.కొన్ని సాంకేతిక కారణాలుఉద్యోగుల నిర్లక్ష్యంతో రుణమాఫీ ప్రక్రియలో తప్పిదాలు జరిగాయని అని అన్నారు. సోషల్ మీడియాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు పోస్టులు పెట్టి రైతులను అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి కాదని అన్నారు.రాజకీయంగా బిక్ష పెట్టిన తెలుగుదేశం పార్టీనీ నిర్వీర్యం చేశారని,చీకటి ఒప్పందాలు కుదుర్చుకొని బీఆర్ఎస్ లో చేరారని ఆరోపించారు.కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటి సర్వే చేసి కాంగ్రెస్ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తారని తెలిపారు. శాయంపేట,వంచనగిరి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో భూములు కోల్పోయిన 863 రైతులకు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఈనెల 7న ఇళ్ల పట్టాలు అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పెరటి కోళ్లతో అదనపు ఆదాయం




పర్వతగిరి ( డిసెంబర్ 4 )సూర్య న్యూస్: పర్వతగిరి మండల పరిధిలోకి బుధవారం రోజున పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి గిరిజన ఉప ప్రణాళికకింద కమ్మలకుంట తండా గ్రామ పంచాయతీ పరిధిలోని 70 రైతులకు మరియు నెక్కొండ మండలంలోని గేట్ పల్లి తండాలోని 20 మంది రైతులకు పెరటిలో పెంచుకోవడానికి అనువైన ఆరు వారాల రాజశ్రీ కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ శశాంక్ మరియు డాక్టర్ సాయికిరణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని రైతులు ఎక్కువగా పిండి పదార్థాలు తీసుకోవడం మూలంగా వాళ్ళల్లో ప్రోటీన్ లోపం ఎక్కువగా ఉంటుంది అదేవిధంగా గర్భిణీ లుకు అవసరమైనటువంటి ప్రోటీన్ దొరకక పుట్టేటువంటి పిల్లలు తక్కువ బరువుతో ఉండడం ఎనీమియా కూడా ఉండడం జరుగుతుంది. అందుకని పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం వారు ఇంటి ఆవరణంలో పెంచుకొ నడానికి వీలైనటువంటి రాజశ్రీ కోళ్లను రూపొందించడం జరిగిందన్నారు. ఇవి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి కుక్కలు, పిల్లులు, జంతువుల నుంచి కాపాడుకోవడానికి అనుకూలంగా వీటిల్లో కాళ్లు పొడవుగా ఉంటాయి. వీటి ద్వారా వచ్చినటు వంటి గుడ్లను వేరే కోళ్ల ద్వారా పొడిగించుకొని కూడా పెంచుకోవచ్చు. పొదిగించగా వచ్చినటువంటి కోడి పిల్లలను సుమారుగా ఒక పది రోజులు ఒక చిన్న ప్రదేశంలో ఉంచి వాటికి బల్బ్ ను ఉంచినట్లయితే వాటికి కావలసినటువంటి ఉష్ణోగ్రత అందుతుంది కాబట్టి అవి తొందరగా పెరగడానికి అస్కారం ఉంటుంది. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వి్ని యోగం చేసుకుని అధిక ఆదాయాన్ని సమకూర్చుకోవాలని కోరారు.డాక్టర్ రాజు మండల పశువైద్యాధికారి మాట్లాడుతూ రాజశ్రీ కోళ్ల పెంపకంతో అదనపు ఆదాయం లభిస్తుంది కాబట్టి రైతులందరూ కోళ్లను జాగ్రత్తగా పెంచుకొని ఆర్థికంగా ఎదగాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ శశాంక్, డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ రాజు, డాక్టర్ గణేశ్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాజు మరియు రైతులు పాల్గొన్నారు.

## స్వల్ప భూ ప్రకంపనలు

వేలేరు డిసెంబర్ 04సూర్య న్యూస్: హన్మకొండ జిల్లా లో భూప్రకంపనలు కలకలం సృష్టించాయి. వేలేరు మండలం లోని పరిసర గ్రామాల్లో 4 సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు భయంతో ఆందోళనకు గురయ్యారు.దీంతో ఇళ్లు, బిల్డింగ్ నుంచి బయటకు పరుగులు తీశారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పొన్నం శ్రీకాంత్



నర్సింహులపేట డిసెంబర్ 4 సూర్య మేజర్ న్యూస్. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పొన్నం శ్రీకాంత్. మండల కేంద్రానికి పొన్నం శ్రీకాంత్ ఘన విజయం సాధించడం పట్ల కాంగ్రెస్ నాయకులు మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## వేసక్టమి శిబిరములు

## ఒక్కరు లేదా ఇద్దరు పిల్లల తర్వాత శాశ్వత కుటుంబ నియంత్రణ



హనుమకొండ డిసెంబరు 04, మేజర్ న్యూస్ (సూర్య): వేసక్టమి శిబిరములు ఒక్కరు లేదా ఇద్దరు పిల్లల తరువాత శాశ్వత కుటుంబ నియంత్రణ పద్దతులను పాటించేలా, పురుషులను ఎక్కువగా కుటుంబ నియత్రణ ఆపరేషన్ కు ప్రోత్సహించేలా ఆరోగ్య సిబ్బంది కి అవగాహన కార్యక్రమాలు, అలాగే కుటుంబ నియంత్రణ క్యాంపులు నిర్వహించడం జరుగుతున్నదని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య తెలిపారు. కుటుంబ నియంత్రణ లో పురుషుల భాగస్వామ్యం పెరగాలని, కోత కుట్టు లేని ఎన్ఎస్వి ఆపరేషన్ తో ఎటు వంటి ఇబ్బంది ఉండదని, పురుషులు ఎలాంటి అపోహలకు లోనవకుండా ఆపరేషన్ కు ముందుకు రావాలన్నారు. ఈ నెలలో 07.12.2024 న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హసన్ పర్తిలో, 09.12.2024 న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంగర లో, 10.12.2024 న సిహెచ్సి పరకాల లో ఎన్ఎస్వి సర్జన్ డాక్టర్ ఎండి యాకూబ్ పాషా అధ్వర్యం లో పురుషుల కోసం ఎన్ఎస్వి క్యాంపులను ఏర్పాటు చేసినట్లు డిఎంహెచ్ఓ తెలియ చేశారు. ప్రతి క్యాంపు లో 30 మందికి మించకుండా ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హులైన దంపతులు శాశ్వత కుటుంబ నియంత్రణ వ్యాసెక్టమీ శిబిరములను వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

## ధరణి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఈర్ల వెంకటేశ్వర్లు ఎన్నిక



బచ్చన్నపేట నవంబర్ 04 (మేజర్ న్యూస్ సూర్య ): ధరణి ఉద్యోగుల సంఘం జనగామ జిల్లా అధ్యక్షులుగా ఈర్ల వెంకటేశ్వర్లు ఎన్నికైనట్లు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శ్రీ డాక్టర్ కొనగాల మహేష్ రాష్ట్ర అధ్యక్షులు చెనగాని పురుషోత్తం గౌడ్ జిల్లా కోఆర్డినేటర్ రామావత్ రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. బచ్చన్నపేట తహీశీల్దార్ కార్యాలయంలో ఎఫ్.టి.ఎస్ ఫీల్ టెక్నికల్ స్టాప్ గా విధులు ఈర్ల వెంకటేశ్వర్లు ను జనగామ జిల్లా లోని అన్ని మండలాల ఫీల్ టెక్నికల్ స్టాప్ విధులు నిర్వహిస్తున్న ఆపరేటర్లు ఓటింగ్ పద్ధతి ద్వారా ఎన్నుకున్నట్లు తెలియచేసారు. నూతనంగా జనగామ జిల్లా ధరణి ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన ఈర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ధరణి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు,నా ఈ ఎన్నికకు సహకరించి జనగామ జిల్లాలోని మండలాల ఫీల్ టెక్నికల్ స్టాప్ ఉద్యోగులకు రాష్ట్ర కమిటికి కృతజ్ఞతలు తెలిపారు

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

- రోగుల సంఖ్యను మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలి
- పీహెచ్సీ వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేసిన డిఎంహెచ్ఓ
- పీహెచ్సీ లో వైద్యులు అందుబాటులో ఉండాలి
- ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతపై సంతృప్తి
- సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ సేవలు భేష్
- తక్కువ సమయంలో మెరుగైన వైద్య సేవలు అందించడం గర్వకారణం

హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య







కమలాపూర్ డిసెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ల్యాబ్, ఎన్సిడి లలో పనిచేస్తున్న ఉద్యోగుల పనితీరును పరిశీలించారు. రోజువారీగా ఎన్ని రక్త పరీక్షలు చేస్తున్నారని ల్యాబ్ టెక్నీషియన్ ను అడిగి తెలుసుకున్నారు. బీపీ షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీహెచ్సీ వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పీహెచ్సీలో వైద్యులు,స్టాఫ్ అందుబాటులో ఉండటం లేదని ఫిర్యాదు అందిందన్నారు. ప్రతిరోజు పీహెచ్సీలో వైద్యులు అందుబాటులో ఉండాలని వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ గా డాక్టర్ నరేష్ బాధ్యతలు తీసుకున్న దగ్గర నుండి ఉన్నదాంట్లో ఉన్నతంగా పేద ప్రజలకు వైద్యం అందించడం గర్వంగా ఉందని అభినందించారు. సానిటేషన్ పరంగా ఆసుపత్రి అద్భుతంగా ఉందని కొనియాడారు. మరింత ఓపి పెరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ పలు సమస్యలను డిఎంహెచ్ఓ దృష్టికి తీసుకువెళ్లారు. తప్పకుండా తన వల్ల అయ్యే సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజ్, డాక్టర్ అరుణ్, హెచ్ ఇ ఓ రవీందర్,హెల్త్ సూపర్వైజర్లు, నర్సింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

---

## గురుకుల విద్యార్థుల గోస ప్రభుత్వానికి పట్టదా..?

### కాంగ్రెస్ పాలనలో గురుకుల విద్యార్థులు పాఠశాల లో కంటే ఆసుపత్రులలోనే ఎక్కువ ఉంటున్నారు



హనుమకొండ డిసెంబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య): మనదైతే మం గళవారం, మంది అయితే ఆదివారం అనే తీరులో ముఖ్యమంత్రి ఎందుకు ప్రవర్తిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అక్రమ అరెస్టులపై ఎప్పటిక ప్పుడు గొంతు చించుకున్న ముఖ్యమంత్రి నేడు రాష్ట్రం లో ఎక్కడికక్కడ ఎందుకు ఈ అక్రమ అరెస్టులు నిర్బంధాలను ప్రోత్సహిస్తున్నారు.ప్రభుత్వం గా మీరు గురుకుల విద్యార్థుల కు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమైతే ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పార్టీ చిత్తశుద్ధితో విద్యార్థుల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేస్తే ఉలిక్కిపాటు ఎందుకు..? ఎందుకు ఈ అడ్డగింతలు, నిర్బంధాలు అరెస్టులు.గురుకు ల విద్యార్థుల సమస్యలు పరిష్కరించే సత్తా లేని ప్రభుత్వం అక్రమ అరెస్టులతో కాలం వెళ్లదీస్తుందని,ఒకప్పుడు తెలంగాణ గురుకుల పాఠశాలలో సీటుల కోసం ఎగబడ్డ తల్లిదండ్రులు నేడు గురుకుల పాఠశాలలకు తమ పిల్లలను పంపించాలంటే భయపడే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని. బి ఆర్ఎస్ ప్రభుత్వం లో ఎవరెస్టు శిఖరాలను అవరోదించిన గురుకుల విద్యార్థులు కాంగ్రెస్ పాలన లో కలుషిత ఆహారం తిని ఆసుపత్రుల లో బెడ్డులు ఎక్కుతున్నారని,రాష్ట్రంలో ఏదో ఒక మూల అనేక మంది విద్యార్థు లు ఫుడ్ పాయిజన్ తో ఆస్పత్రుల పాలవుతుంటే రాష్ట మంత్రివర్గం ప్రభుత్వ యంత్రాంగం ముఖ్యమంత్రి విజయోత్సవ సంబరాల పేరిట ప్రభుత్వ సొమ్ము తో జల్సా చేస్తుంది. ప్రపంచ స్థాయి విద్యాలయాలు నెలకొల్పుతానని ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి కనీసం ఉన్న గురుకులాల నే కాపాడలేని పరిస్థితి లో ఉన్నాడని,తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయి విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి ఇంతవరకు సంక్షేమ శాఖ మంత్రి విద్యాశాఖ మంత్రిని ఎందుకు నియమించలేకపో యారు..? ఢిల్లీకి హైదరాబాద్ కు తిరగడానికి మీకు సమయం సరిపోయిందా లేక ఢిల్లీకి డబ్బు మూటలు మోసే పనులు మంత్రివర్గాన్ని పూర్తిగా విస్తరించే పనిని మర్చిపోయారా..? అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికై నా కాంగ్రెస్ ప్రభుత్వా కళ్ళు తెరిచి పాఠశాల ల అభివృద్ధికి దోహదపడాలని ఆయన అన్నారు.

---

# కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



రాయపర్తి, డిసెంబర్ 4 (మేజర్ న్యూస్ సూర్య); మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 05 మంది లబ్ధిదారులకు మంజూరైన 5,00,580 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను తొర్రూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడ బిడ్డలకు కళ్యాణ లక్ష్మి వరం లాంటిదని అన్నారు.రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

## ఆరు గ్యారంటీల అమలు అంతా అబద్ధం

### టేకుమట్ల బైక్ ర్యాలీలో బిజెపి జిల్లా అధ్యక్షులు నిసీధర్ రెడ్డి



టేకుమట్ల డిసెంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఆరు గ్యారంటీలు అమలు చేస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి సంవత్సర కాలం పాటు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, రాబోయే రోజుల్లో అమలు చేస్తానని గొప్పలు చెప్పుకోవడం అంతా అబద్ధమని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి అన్నారు. బుధవార ంఏకుమట్ల మండల కేంద్రంలోభారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బైక్ ర్యాలీ నిరసన కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిసీధర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికార దాహంతో, అధికారం చేజిక్కించుకునే కోసం ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రజలు మభ్యపెట్టి ఓట్లు దండుకొని గద్దెనెక్కినక ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనారని,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలన సంబరాలు అంటూ ప్రజలను మోసం చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ చెప్పు చేతుల్లో కొనసాగుతున్నాయని,ఒక ప్రభుత్వం కుటుంబ పాలన కొనసాగిస్తుందనిపదేపదే సభలో ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోనియాగాంధీ కుటుంబ పాలన కొనసాగిస్తున్నారు ఆయన ఎద్దేవా చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర తీవ్ర వ్యతిరేక ధోరణిలో ఉన్నారని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని, ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయాలని ఆయన అన్నారు. పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాదరావు, అసెంబ్లీ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గలీఫ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు జగ్గయ్య,నాయకులు సంపత్ రావు,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దుగ్యాల రామచంద్రారావు,జిల్లా నాయకులు కూర సురేందర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, మండల నాయకులుబూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర వన్యప్రాణి బోర్డు సభ్యులుగా ఎమ్మెల్యే మురళీ నాయక్

### ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ

### మంత్రిపదవి రావాలని ఆకాంక్షించిన కార్యకర్తలు



మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 04, మేజర్ న్యూస్(సూర్య):రాష్ట్ర వన్యప్రాణి బోర్డు సభ్యునిగా నియమితులైన మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం నాడు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు శాలువతో జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ పదేళ్ల విధ్వంసపు పాలనను బద్దలు కొట్టి సంవత్సరం పూర్తిచేసుకున్న శుభతరుణంలో వన్యప్రాణి బోర్డు సభ్యులుగా నియామకమవ్వడం ఈ నియోజకవర్గ ప్రజలకు గర్వకారణమన్నారు. ముఖ్యమంత్రి చైర్మన్ గా ఉన్న ఈబోర్డులో ఎమ్మెల్యేలు సభ్యులుగా ఉంటారన్నారు. ఆటవీప్రాంతం అధికంగా ఉన్న ఈప్రాంతలో నివాసముంటున్న ప్రజల జీవన్మరణ పోరాటం, పోడు భూముల సమస్యలు తదితర అంశాలు పరిష్కారం అవుతాయని అన్నారు. అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణపై ఎమ్మెల్యే మురళీ నాయక్ అటవీశాఖ అధికారులకు ఎప్పటికప్పుడు పలుసూచనలు, సలహాలు అందిస్తారని పేర్కొన్నారు. ఏదేమైనా మానుకోట అభివృద్దే లక్ష్యంగా దూసుకెళ్తున్న ఎమ్మెల్యే మురళీ నాయక్ కు మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించి ఈప్రాంత అభివృద్ధికి రేవంత్ రెడ్డి మరింత తోడ్పాటునందిస్తే బాగుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు.ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే అయిన నేను ఈప్రాంత సర్వతోముఖాభివృద్ధికి పాటుపడతానని, వచ్చే నాలుగేండ్లలో మానుకోటకు బంగారుకోటను చేస్తానన్నారు. నిత్యం నావెంట వుంటూ నా శ్రేయస్సును కాంక్షించే పార్టీ కార్యకర్తలు, నాయకులను కాపాడుకుంటూ ప్రజాసేవకునిగా కొనసాగుతానని అన్నాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపినవారిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ పార్లమెంట్ కన్వీనర్ ధరంసోత్ నారాయణ్ సింగ్,ఉద్యమకారులు కమ్మగాని కృష్ణమూర్తి, కొండి సాయికిరణ్ నేత తదితరులు ఉన్నారు.

### ముఖ్యమంత్రి క్రీడా కప్

### 5కె రన్ ను విజయవంతం చేయండి

### -టీపిసిసి,అధికార ప్రతినిధి, ప్రజాపాలన కోఆర్డినేటర్ బండి సుధాకర్ గౌడ్



మహబూబాబాద్,డిసెంబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య):-ముఖ్యమంత్రి క్రీడా కప్ 5కె రన్ ను విజయవంతం చేయాలని టీపిసిసి, అధికార ప్రతినిధి, ప్రజాపాలన కోఆర్డినేటర్ బండి సుధాకర్ గౌడ్ పిలుపునిచ్చారు.

ఉదయం మహబూబాబాద్ పట్టణంలో ముఖ్యమంత్రి క్రీడా కప్ 5కే రన్ ను విజయవంతం చేయాలని, ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా ఈ 5కె రన్ ను నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని యువతి,యువకులు, సామాజిక కార్యకర్తలు ప్రజలు అందరూ ఈ రన్ లో పాల్గొనాలన్నారు.గురువారం ఉదయం 6 గంటలకు కోర్టు సెంటర్ నుండి నర్సంపేట బైపాస్ వరకు ఈ రన్ కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్,మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారనీ తెలిపారు.మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండేందుకు వ్యాయామం, వాకింగ్, జాగింగ్, పరుగు ఎంతోఉపయోగపడుతుందని అన్నారు. ఆరోగ్య తెలంగాణగా సిద్ధం చేసేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, క్షేత్రస్థాయిలో గ్రామీణ క్రీడలు సంస్కృతి, సాంప్రదాయాలను వెలికి తీయడం జరుగుతుంది అన్నారు, అందులో భాగంగానే క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని, భారత ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్ కప్ రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ప్రతినిధులు,మహబూబాబాద్ పట్టణ ప్రజలందరూ ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మారుతి సుజుకి షోరూంలో నూతన కారు ప్రారంభోత్సవం..







### మధ్యతరగతి కుటుంబాలకు మంచి అవకాశం

### ఏజెన్సీ ప్రాంతంలో కార్ షోరూమ్ స్థాపించడం హర్షించదగ్గ విషయం

### సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి

బయ్యారం డిసెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, మండల కేంద్రంలో మారుతి సుజుకి షోరూం ఆధ్వర్యంలో నేడు నూతన కార్ల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ, ఆత్యాధునిక సదుపాయాలు, పరికరాలతో ఏజెన్సీ ప్రాంతంలో ఇలాంటి నూతన కార్ షోరూమ్ ప్రారంభం జరగడం నిజంగా హర్షించదగ్గ విషయమని వారన్నారు.నేటి సమాజంలో ప్రతి మానవుడు కారు కొనాలనే ఆశతో రేయింబవలు కష్టపడి తన సొంత కారు కలను నిజం చేసుకోవడం కోసం తాపత్రయపడతాడు అలాంటి వారికోసం అన్ని సదుపాయాలతో మధ్యతరగతి కుటుంబల వారికి అతి తక్కువ ధరలకు అనుగుణంగా విక్రయించాలని ఆలోచన ఏజెన్సీ ప్రాంతంలో శుభ పరిణామం వారన్నారు. ఈ షోరూం ప్రతి మధ్యతరగతి కుటుంబ కలను సహకారం చేయాలని షోరూం ప్రారంభించిన యాజమాన్యానికి సంస్థ ఉద్యోగస్తులకు,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి, సూరం సుధాకర్ రెడ్డి, తమ్మిశెట్టి వెంకటపతి, బానోత్ సుధాకర్ నాయక్, వినీత్, థామస్ తదితరులు పాల్గొన్నారు..

## సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే




ఇనుగుర్తి, డిసెంబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.హాస్టల్లోన్ని తరగతి గదుల నిర్వహణ,త్రాగునీటి సౌకర్యం,విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందిని అడిగి తెలుసుకొని,పాఠశాలలోని సదుపాయాలను,మరుగుదొడ్ల నిర్వహణ,సిజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యతమైన భోజనం అందించాలని సూచించారు.ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని,విద్యార్థులతో మాట్లాడుతూ వారితో కలసి భోజనం చేశారు.విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు.విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులు మా దృష్టికి తీసుకురావాలని,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం వసతి గృహాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో,మండల పార్టీ అధ్యక్షులు సతీష్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిన్నాల కట్టయ్య,బైరు అశోక్ గౌడ్,ఇనుగుర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి,భూక్య వెంకన్న,మండల నాయకులు,మార్కెట్ డైరెక్టర్లు,సొసైటీ డైరెక్టర్లు,అధికారులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రాము తండా నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



ఇనుగుర్తి, డిసెంబర్ 04, మేజర్ న్యూస్(సూర్య): ఇనుగుర్తి మండలంలోని రాము తండా గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ బుధవారం నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాము తండా గ్రామ పంచాయతీగా కావాలని కోరుకున్న వ్యక్తుల్లో మొదటి వ్యక్తిని నేనే అని అన్నారు.రానున్న రోజులలో జరగబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి తనకు బహుమతిగా అందించాలని అన్నారు.రాము తండాలో ప్రతి గడప తనకు పరిచయమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్నాల కట్టయ్య,బైరు అశోక్ గౌడ్,ఇనుగుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి భద్రమ్మ మీటు నాయక్, భూక్య వెంకన్న,లోకేష్ నాయక్,మండల నాయకులు,వివిధ గ్రామల అధ్యక్షులు,గ్రామ నాయకులు యూత్ నాయకులు,అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఉన్న బస్ స్టాప్ స్థలంలోనే సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలి

### ఎమ్మార్వో, ఎంపీడీవోలకు వినతి పత్రాన్ని అందజేసిన అఖిలపక్ష నాయకులు




దేవరుప్పుల డిసెంబర్ 04 (మేజర్ న్యూస్ సూర్య):స్త్రీల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు గతంలో దాత బస్టాండ్ కోసం ఇచ్చిన స్థలంలోనే సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలని అఖిలపక్ష నాయకులు అన్నారు. బుధవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా సమీపాన జనగామ – సూర్యాపేట జాతీయ ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న బస్టాండ్ స్థలంలోనే సులభ్ కాంప్లెక్స్ ను నిర్మించాలని ఎమ్మార్వో మహిపాల్ రెడ్డి ఎంపీడీవో లక్ష్మీనారాయణ లకు వేరువేరుగా వినతి పత్రాలను అందజేసిన దేవరుప్పుల మండల అఖిలపక్ష నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరుప్పుల మండల కేంద్రానికి నిత్యం చుట్టూ నలువైపుల నుంచి వచ్చే ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఇబ్బందులు పడకుండా బస్టాండ్ స్థలంలోనే సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలని గత ప్రభుత్వం హయంలోనే సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలని సంబంధిత అధికారులు నివేదికను కూడా విడుదల చేశారని, కానీ మళ్ళీ ఇప్పుడు ఆ బస్టాండ్ స్థలాన్ని ఒకప్పుడు ఆర్టీసీకి ఇచ్చిన దాత కుటుంబీకులే అక్రమించుకోవాలని చూస్తున్నారని, స్త్రీల ఆత్మగౌరవం కాపాడేందుకు ఆ బస్టాండ్ స్థలంలో సులభ్ కాంప్లెక్స్ ను నిర్మించాలని అన్ని పార్టీల, ప్రజా సంఘాల నాయకులము కోరుతున్నామని అన్నారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎంపిడిఓ, ఎమ్మార్వోలు తప్పకుండా ప్రజాభిప్రాయం మేరకు ఖచ్చితంగా అందరికీ ఉపయోగపడేలా బస్టాండ్ స్థలంలోనే సులభ్ కాంప్లెక్స్ ను నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సింగారపు రమేష్, సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య, సిపిఎం మండల కార్యదర్శి ఇంటి వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశ్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహా, బిజెపి మండల అధ్యక్షుడు కాసాని సత్యనారాయణ బీఆర్ఎస్ మండల నాయకులు జోగు సోమనర్సయ్య బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లోడంగి వెంకటేశ్వర్లు బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు కాంగ్రెస్ నాయకులు పులిగిల్ల ఎల్లయ్య వివిధ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం




### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

తొర్రూర్ డిసెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య)విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విద్యుత్ శాఖలో కాంగ్రెస్ అనుబంధ యూనియన్ ఐఎన్ టియుసి 327 తరుపున నూతనంగా ఎన్నికైన డివిజన్ కమిటీ సభ్యులు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మర్యాదపూర్వక కలిసి విద్యుత్ కార్మికుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ కార్మికులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. విద్యుత్ కార్మికుల సమస్యలను తప్పకుండా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి 327 అసోసియేషన్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు కె.భోజాలు,ధరావత్ సికిందర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. నాగరాజు, కోశాధికారి రవికుమార్, వైస్ ప్రెసిడెంట్ పి. సైదులు,అడిషనల్ సెక్రటరీ ఎస్కే జహంగీర్, మచ్చ సతీష్,జె.శ్రీకాంత్ రెడ్డి, ముని ప్రసాద్, ఆఫీస్ సెక్రటరీ పి.సునీల్ కుమార్, జిల్లా నాయకులు గోవింద్, నరసయ్య, పసుపులేటి మధు, యాకుబ్ రెడ్డి, ఎల్ల స్వామి, డివిజన్ సభ్యులు వీరన్న, బిచ్చు,హరిప్రసాద్, శోభన్, శంకర్, కాజా, పాషా, ఉపేందర్, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటేషన్ పై వెళ్లిన ఉపాధ్యాయుని స్థానంలో మరొక ఉపాధ్యాయునినియమించాలి

### డిటిఎఫ్ మండల అధ్యక్షులు రాజు

### పలుమార్లు ఎంఈఓ దృష్టికి వెళ్లిన పరిష్కారం దొరకని వైనం



నెల్లికుదురు డిసెంబర్ 4 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని నైనాల ఎంపియుపిఎస్ పాఠశాలలో విధులు నిర్వహించే సెకండరీ గ్రేడ్ఉపాధ్యాయుడు రాజన్నస్థానంలో వేరొక ఉపాధ్యాయుని వెంటనే నియమించాలని డిటిఎఫ్ మండల అధ్యక్షులు రాజుమండల విద్యాశాఖను డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలో డి టి ఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలోఏర్పాటు చేసినవిలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు రాజు జిల్లా కౌన్సిలర్ యాదగిరితో కలిసి మాట్లాడుతూ నైనాల పాఠశాలలో104 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని అప్పటి జిల్లా విద్యాశాఖఅధికారి వి.రాజేశ్వరరావు సెప్టెంబర్ 21 2024నజారీ చేసిన ఉత్తర్వులలో మండలంలోని ఏదైనా పాఠశాల నుండి ఒక ఉపాధ్యాయుని వెంటనేనయనాల పాఠశాలకు సర్దుబాటు చేయాలని మండల విద్యాశాఖ అధికారిని ఆదేశించారనిఅన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుఎవి సంజీవరావు పలుమార్లు విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేకపోయిందనిఅన్నారు.అత్యధిక విద్యార్థులు విద్యను అభ్యసించే పాఠశాలలో ఉపాధ్యాయుని నియమించకపోవడంవిద్యార్థులకు చాలా ఇబ్బందికరంగా ఉందని అన్నారు.ఇప్పటికైనా మండల విద్యాశాఖ అధికారి స్పందించి వెంటనే నైనాల పాఠశాలకు ఉపాధ్యాయుని సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోడిటిఎఫ్ మండల శాఖ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాన్ని పరామర్శించిన రెడ్యానాయక్

డోర్నకల్ 04: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండలంలోని కొత్తదుబ్బ తండా గ్రామపంచాయతీ పరిధిలోని చింతల్ తండాలో మాజీ ఉపసర్పంచ్



తేజావత్ భారతి భర్త తేజావత్ వస్రం మృతి చెందగా వారి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించింది డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యా నాయక్ వారి వెంట చేరెడ్డి బిక్షం రెడ్డి,కత్తెరసాల విద్యాసాగర్,బాదావత్ బాలాజీ,మంగీలాల్, బాలునాయక్,మాజీ ఎంపీటీసీ కోటి పాల్గొన్నారు

## మహబూబాబాద్ తుడుందెబ్బ మహాసభల జిల్లా ఇంచార్జి గా సిద్దబోయిన సంజీవ్.



కొత్తగూడ డిసెంబర్ 4 (మేజర్ న్యూస్ (సూర్య)ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మహా సభ లమహబూబాబాద్ జిల్లా సమన్వయ ఇంచార్జి గా జిల్లాలోని కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన సిద్దబోయిన సంజీవ్ ను నియామకం చేసినట్లు తుడుందెబ్బ రాష్ట్ర కన్వీనర్ బుర్ర పోచయ్య ప్రకటించారు సిద్దబోయిన సంజీవ్ ఉమ్మడి రాష్ట్రం లో ఏర్పాటు నుంచి తుడుందెబ్బ కార్యకర్త గా నాయకునిగా చురకైన పాత్ర పోషిస్తూ సంఘ నియమావలికి కట్టు బడి పని చేస్తూ వస్తున్నందున ఆయన గత 27 ఏళ్లుగా తుడుందెబ్బ నిర్మాణంలో పని చేస్తూ ఆదిలాబాద్ బాద్ నుండి శ్రీకాకుళం వరకు సుపరిచితునిగా ఉంటూ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ లో కొనసాగుతున్నందున ఆయనకు ఈ భాధ్యతలు ఇస్తున్నట్లు తెలిపారు ఇట్టి ఎన్నికను ఉద్దేశించి సంజీవ్ మాట్లాడుతూ తన పై పెట్టిన ఈ బాధ్యతను సక్రమంగా వినియోగం చేసుకుంటూ ఉద్యమ నిర్మాణానికి కట్టుబడి పని చేస్తానని రాష్ట్ర నాయకత్వంకు నాకు ఈ భాధ్యతలు ఇచ్చినందుకు ధన్యవాదములుతెలియచేస్తున్నాను అని తెలిపారు.

# మేలుకోకుంటే ముప్పే

**- పర్యావరణాన్ని విధ్వంసం చేస్తుండటం వల్లే సంభవిస్తున్న భూకంపాలు**

**- ఇప్పటికైనా విస్తృతంగా మొక్కలు నాటి వృక్షాలుగా సంరక్షించుకోవాలి**

**- చెట్ల అక్రమ నరికివేతను, కొండల పిండివేతను అడ్డుకోవడాన్ని అందరూ బాధ్యతగా స్వీకరించాలి**

**- 'నేనుసైతం' స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మహ్మద్ సలీమ పిలుపు**

**- సంస్థ ఆధ్వర్యంలో ప్లెకార్డు పట్టుకొని పటణ పురవీధుల్లో ప్రదర్శన**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్4,మేజర్ న్యూస్ (సూర్య):మానవుడు తెలిసి తెలిసి చేస్తున్న పర్యావరణ విధ్వాంసాన్ని ఇప్పటికైనా నిలుపకుంటే భవిష్యత్ లో భారీ మూల్యం చెల్లించుకోకతప్పదని 'నేనుసైతం' స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మహ్మద్ సలీమ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం ఉదయం భూకంపం సంభవించిన నేపథ్యాన్ని పురస్కరించుకొని సంస్థ ఆధ్వర్యంలో "పర్యావరణాన్ని విధ్వాంసం చేస్తుండటం వల్లే భూకంపాలు సంభవిస్తున్నాయి" అనే ప్లెకార్డుతో పట్టణ పురవీధుల్లో తిరుగుతూ ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సలీమ మాట్లాడుతూ.. మానవుడి అత్యాశ కారణంగా అవసరానికి మించి భూవనరులను కొల్లగొడుతుండటంతో పర్యావరణం ప్రమామాదం బారిన పడుతుందని అన్నారు. చెట్లను కలపగా, కొండలను కంకర రాళ్ళుగా మార్చి ప్రకృతిని ధ్వంసం చేస్తున్నాడని అన్నారు. మనిషి ఇప్పటికైనా మేల్కొని విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఓ యజ్ఞంలా నిర్వహించాలని అన్నారు. తరుచూ జరుగుతున్న వృక్షాల నరికివేతను, కలప అక్రమ తరలింపును అడ్డుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. పర్యావరణం విషయంలో మనిషి ఇప్పటివరకు చేసిన తప్పులను సరిదిద్దుకునే విధంగా ఇప్పటినుంచైనా అడుగులు వేయకుంటే ప్రకృతి ఆగ్రహానికి బలికాక తప్పదని హెచ్చరించారు.

## వరదలకు కొట్టుకపోయిన రోడ్డు మార్గాలను పరిశీలిస్తున్న కేంద్ర బృందం



ఇనుగుర్తి, డిసెంబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు ఇనుగుర్తి మండలంలో కొట్టుకుపోయిన చిన్న ముప్పారం వెళ్లే రోడ్డు మార్గాన్ని బుధవారం వరదల విపత్తు నిర్వహణ కేంద్ర బృందం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె.క్రాంతి,ఏఈ మానస రెడ్డి,జాటోత్ రాంజీ నాయక్,కొట్టం మహేందర్,దేవులపల్లి వెంకన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలతో అందించే రుణాలను ఎలాంటి షరతులు లేకుండా లబ్ధిదారులకు అందజేయాలి



**కొత్తగూడ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ కు వినతి పత్రం అందజేసిన బీజేపీనాయకులు.**

కొత్త గూడ డిసెంబర్ 04 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ నరేష్ కు బీజేపీ కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు ప్రవేశ పెట్టిన ముద్ర యోజన లోన్స్ మరియు పి.ఎం విశ్వకర్మ రుణాలు మరియు తదితర రుణాలను అర్హులైన ప్రతి ఒక్కరికి ఎలాంటి షరతులు లేకుండా రుణాలు మంజూరు చెయ్యాలనిబుధ వారం రోజునవినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి.మురళి,బీజేపీ గిరిజనమోర్చ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్,నాయక్,మాట్లాడుతు చిన్న పరిశ్రమలు, వ్యాపారాలు చేస్తున్న వారికీ ఆర్థికంగా తోడ్పాటు అందించడానికి, వారి వ్యాపారం పెంచుకోవడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బ్యాంకులకు అనుసంధానం చేస్తూ ముద్ర యోజన,మరి కులావృత్తుల వారికీ పి ఎం విశ్వకర్మ మరియు తదితరుల పథకాల ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఏజెన్సీ మండలం అయిన కొత్తగూడ లో వివిధ కారణాలతో కేంద్ర ప్రభుత్వ పథకాలను బ్యాంక్ అధికారులు నిరుకార్చొద్దని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులందరికి అందేలా బ్యాంక్ అధికారులు కృషి చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమం బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు తోటకూరి.మధు, బోనాల.ప్రవీణ్ చారి,బీజేపీ మండల సీనియర్ నాయకులు గుగులోత్.స్వామి నాయక్,బానోత్. హరిలాల్ నాయక్,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గంగాపురం. బిక్షపతి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మామిడి.యాకయ్య,బీజేపీ సోషల్ మీడియా ఇంచార్జి బోడ.సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చింత చెట్టుకు కల్లు.





## చూసేందుకు ఎగబడుతున్న జనం

కొత్త గూడ, డిసెంబర్ 04(మేజర్ న్యూస్ (సూర్య)కొన్ని ఘటనలు చూస్తే నిజంగానే ఆశ్చర్యం కలగకమానదు. ఇప్పటి వరకు పలు చెట్ల నుంచి నీరు వచ్చిన దృశ్యాలు చూశాం. తాజాగా బుధవారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కేంద్రంలోని వెలు బెల్లి గ్రామంలో విచిత్ర ఘటన చోటు చేసుకుంది.తాటి, ఈత, వేప చెట్లకు కల్లు రావడం మన అందరికీ తెలిసిన విషయమే.. కానీ వీటన్నింటికి భిన్నంగా ఆ గ్రామంలోని ఓ చింత చెట్టుకు కల్లు పారుతున్నది.ఈ వార్త సంచలనంగా మారింది. విషయం తెలుసుకున్న జనం విచిత్ర ఘటనను చూసేందుకు తరలి వస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. కొత్తగూడ మండల కేంద్రంలోని వెలుబెల్లి గ్రామ పంచాయతీ సమీపంలోని పోచమ్మ గుడి దగ్గర ఉన్న చింత చెట్టుకు కల్లు ఏరులై పడుతుండడంతో ఆశ్చర్యంతో తండోపతండాలుగా విచిత్రంగా చూస్తూ ఇది బ్రహ్మం గారి మహిమ అని బ్రహ్మం గారు చెప్పినట్టు జరుగుతుందని చర్చించుకుంటూ చింత కల్లు రుచి చూస్తూ అబ్బా అంటూ లొట్టలు వేస్తున్నారు గ్రామస్తులు.

# యూత్ కాంగ్రెస్ దేవరుప్పుల మండల అధ్యక్షులుగా గెలుపొందిన పులిగిల్ల వెంకన్న యాదవ్

**గెలుపే ధ్యేయంగా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పట్టుదలతో పని చేసిన కాంగ్రెస్ నాయకులు**

**యూత్ కాంగ్రెస్ నూతన అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న యాదవ్**



దేవరుప్పుల డిసెంబర్ 04 (మేజర్ న్యూస్ సూర్య):కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇటీవల యూత్ కాంగ్రెస్ ఎన్నికలు పోటాపోటీన జరిగాయి. దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన పులిగిల్ల వెంకన్న యాదవ్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ల ఆదేశాల మేరకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికలలో పోటీ చేసి అధ్యక్ష పదవిని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పులిగిల్ల వెంకన్న యాదవ్ మాట్లాడుతూ నా గెలుపే ధ్యేయంగా యూత్ ఎన్నికల్లో పట్టుదలతో పని చేసిన కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులకు యూత్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. మండల యూత్ అధ్యక్ష ఎన్నికల్లో యువత నాకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి నన్ను అధ్యక్షుడిగా గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని నాపై మరింత బాధ్యత పెరిగిందని యూత్ నాయకులను సమన్వయం చేస్తూ పార్టీ శ్రేయస్సు కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన అన్నారు.

# సమ్మెకు సిద్ధమవుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు



## డిఇఓ రవీందర్ రెడ్డి కి సమ్మె నోటీసు అందజేత

కేసముద్రం,డిసెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య):మానుకోట జిల్లాలోని సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మెకు సిద్ధమయ్యారు. ఈ మేరకు బుధవారం మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి కి సమ్మె నోటీస్ అందజేశారు.గత 18 సంవత్సరాలుగా సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక నెల రోజుల్లో అందరిని ప్రగతిభవన్ కి పిలిపించి టీ ,బిస్కెట్స్ ఇచ్చి మీరు టీ తాగి, బిస్కెట్స్ తినే లోపే మీ సమస్యను పరిష్కరింప జేసి మీ సమగ్ర శిక్షా ఉద్యోగుల్లో, మీ కుటుంబాల్లో వెలుగులు నింపుతాం అని పీసీసీ అధ్యక్షునిగా ఉన్న సమయంలో నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చి సంవత్సరం గడిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంవత్సరకాలంలో మా సమగ్ర శిక్షా ఉద్యోగు లందరం దశలవారీగా ఈ రాష్ట్రంలో ఉన్న 119 మంది ఎమ్మెల్యేలు అందరిని కలవడం జరిగిందని,మంత్రులను,ఎంపీలను అందరినీ కలిసి మా గోడు వినిపించడం జరిగిందని తెలిపారు.వివిధ దశలలో మా పోరాటాలని ఈ సంవత్సర కాలంలో చేయడం జరిగింది, అయినప్పటికీ మా సమస్య పరిష్కారం కానందువలన మేము డిసెంబర్ నెల 6 ,7 వ తేదీలలో రిలే దీక్షలకు వెళ్తున్నామని తెలిపారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే డిసెంబర్9వ తారీకు నుండి నిరవధిక సమ్మెకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని,మా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈ రాష్ట్రంలో ఉన్న 33 జిల్లాల్లో డిసెంబర్ నెల 6వ తేదీ నుంచి రిలే దీక్షలు 9వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు వెళ్లాలని పిలుపునివ్వడంతో అన్ని జిల్లాల్లో ఉన్న సమగ్ర శిక్షా ఉద్యోగులందరూ జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారులకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మా ప్రధానమైన డిమాండ్లు రెగ్యులరైజేషన్ అది లేట్ అయితే పే స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి ఆరోగ్య భీమా10 లక్షలు, జీవిత బీమా 20 లక్షలు ఇవ్వాలని,పీ టీ ఐ లకు 12 నెలల వేతనం ఇవ్వాలని,ప్రతి మహిళా ఉద్యోగికి ప్రభుత్వ ఉద్యోగిలాగాప్రసూతి సెలవులు ఇవ్వాలని,పదవీ విరమణ పొందినటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులకి 20 లక్షల ఇవ్వాలని డిమాండ్ వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మానుకోట జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మహంకాళి వీరన్న,సీఆర్పీ సంఘం నాయకులు భాస్కరరావు,డిపిఓ ఆఫీస్ సిబ్బంది నదీమ్, రమేష్ హసీనా, బిందు ,ప్రభావతి, పిటిఐల జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ ,నారాయణ, సి ఓ గణేష్ ,మెసెంజర్ల సంఘం రాష్ట్ర నాయకులు బిక్షపతి,పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నలంద విద్యార్థులకు నాసా కిట్స్ బహుమతులు




తొర్రూర్ డిసెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య) తొర్రూర్ పట్టణంలో గల శ్రీ నలంద పాఠశాలలోని నాసా ప్రాజెక్ట్ లో పాల్గొన్న విద్యార్థులకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లెక్చరర్ దేశెట్టి యాకన్న చేతుల మీదుగా నాసా కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ నాసా ప్రాజెక్ట్ లో విద్యార్థులు విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థి స్థాయి నుంచి అంతరిక్షంపై అవగాహన కల్పించే విధంగా ఉన్న కార్యక్రమాన్ని అభినందించవలసిందిగా పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ మాట్లాడుతూ ప్రపంచంలో టెక్నాలజీ ఎలా వేగంగా అభివృద్ధి చెందుతుందో విద్యార్థులు దానిని ఎలా అనుసరించి అభివృద్ధి చెందాలో గమనించవలసిన అంశాలను వివరించారు. భూమి నివాసయోగ్యం కాని సమయంలో అంతరిక్షం అనేది ప్రత్యామ్నాయంగా ఉంటుందని ఆమోదయోగ్యమైన వాతావరణము, పరిసరాలు గురించిన అవగాహన కలిగి ఉన్నందుకు విద్యార్థులను అభినందించారు. అనంతరం నాసా వారిచే తయారు కాబడిన టీ షర్టు, పెన్ను మరియు నోట్ బుక్ విద్యార్థులకు అందజేసి వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, జెడ్ఎసి శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ డి.యాకన్న, ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇంచార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్వేతారెడ్డి, నాసా ఇంచార్జ్ జి శ్రీధర్, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలన

దంతాలపల్లి డిసెంబర్04 (సూర్య మేజర్ న్యూస్)అధ్యక్షులు ఊడుగుల లింగన్న జిల్లా నాయకులు చిర్రా యాకన్నలు సంయుక్తంగా మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రాలు మార్కెట్ వ్యవస్థ ప్రైవేటు వ్యాపారస్తులు అనేక కారణాలతో రైతులను నిలువునా దోపిడీ చేస్తున్న దళారులు కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం అన్ని రకాల పంటలకు 500 బోనాస్ ఇవ్వాలని ఒకపక్క కల్తీ విత్తనాలు పురుగుమందులు సిడ పీడలు వాతావరణం అనుకూలించక తక్కువ దిగుబడి వచ్చి భారీగా రైతులు నష్టపోయినారు మోల్గే నక్క మీద తాటి పండు పడ్డది అనే సామెత లాగా తుఫాను ప్రభావం వల్ల తేమ పేరుతో కేంద్రాలలో వడ్లు ఉండడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వం వెంటనే కాంటాలని పెట్టాలన దేశంలో రైతన్న పరిస్థితి ముందునోయి వెనక గొయ్యి అనే విధంగా ఉంది వ్యవసాయం దుస్థితిలో ఉంది దిక్కు తోచక రైతన్న సంక్షోభం సుడిగుండంలో కొట్టుమిట్టాడుతుంది అయితే దేశానికి వెన్నుముక్క రైతే రాజు రైతు లేనిదే దేశం లేదు మొదలగు విధంగా మాట్లాడడాన్ని రైతు సంక్షేమం వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తామని చెప్పుకొని రాజకీయ పార్టీలు భారతదేశంలో ఏవంటే అతి శయోక్తి కాదు మరి ముఖ్యంగా ఎన్నికల సందర్భంలో ఈ ప్రచారం జోరుగా సాగుతుంది ఎన్నికల సందర్భంలో రైతన్నకి వాగ్దానాల వర్షం కురిపించడం గద్దెనెక్కిన తర్వాత మొండి చేయి చూసి రైతు వ్యతిరేక విధానాలు అనుసరించడం పాలకవర్గ రాజకీయ పార్టీల విధంగా ఉంది ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతాంగ సమస్యల ఎడల మొసలి కన్నీరు కార్చడం అధికారానికి వచ్చిన తర్వాత గత ప్రభుత్వాల విధానాలనే ప్రాథమికంగా అనుసరించడం పాలకవర్గాల సాధారణ విధంగా ఉంది భారతదేశంలో నేటికీ ప్రధానంగా వ్యవసాయ దేశంగా ఉంది గ్రామీణ ప్రజల్లో దాదాపుగా 58 శాతం మందికి వ్యవసాయ జీవనాధారంగా ఉంది ఎండ వాన చలిలను లెక్క చేయకుండా ఆరుగాలం కష్టపడి చెమట వచ్చిరక్తాన్ని ధారబోస్తూ బంగారం పండించి దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతలు అప్పులోబిలో కోరుకుపోతూ అల్లాడిపోతున్నారు పాలకుల విధానాలు దేశ అభివృద్ధికి వెన్నుముకగా ఉన్న రైతు నడ్డి విరుస్తున్నాయి వ్యవసాయ ఉత్పత్తిలో ముఖ్యం భూమిక నిర్వహిస్తున్న రైతంగం ఎం ఎస్ పి గ్యారంటీ చట్టాన్ని ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ప్రకటించాడు 2023 చివరిలో 5 రాష్ట్రాల్లో అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల సందర్భంగా వరి ధాన్యానికింట 3.100. కొంటామని తమ ప్రాణాలికలో బిజెపి వాగ్దానం చేసింది నేడు అధికారంలో కి వచ్చిన తర్వాత మాట మార్చిన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పంటలకు గిట్టుబాటు ధర చట్టం ఎం ఎస్ పి కనీస మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో నారాయణ వెంకన్న నరేష్ సోమ నరసయ్య రామ్ రెడ్డి యాకన్న సురేష్ సాయిలు తదితరులు పాల్గొన్నారు

## విద్యా ప్రమాణాలు పెంచండి.

## మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ.







కొత్తగూడ డిసెంబర్ 04 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలంలోని కిష్టాపురం ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం ప్రార్థనా సమయం నుండి మధ్యాహ్నం భోజనం వరకు పరిశీలించారు. మొత్తం 23 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో వంద శాతం హాజరు కావడాన్ని ఉపాధ్యాయులను మెచ్చుకున్నారు. కృత్యధార బోధనను తిలకించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పిల్లల్లో ఆశించిన విద్యా ప్రమాణాలు పెంచేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మండల విద్యాశాఖ అధికారి తో పాటు సీ ఆర్పీ అశోక్, ఉపాధ్యాయులు కొప్పుల రేణేశ్వర్, వజ్జ శ్రీరాములు పాల్గొన్నారు.

## సీఎం కప్'కు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ లు ప్రారంభం

## -వివరాలు వెల్లడించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్4,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ బోతున్నసీఎం కప్-2024లో పోటీల్లో పాల్గొనడానికి పేర్లను ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని ఇందుకు సంబంధించిన వెబ్సైట్ ప్రారంభమైందని, ఈమేరకు గ్రామ, మండల, స్థాయిలో జరిగే ఈ పోటీలు ఏయే తేదీల్లో, ఏయే క్రీడలుజరుగుతాయనే వివరాలను అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో వెల్లడించారు.బుధవారం ఐ.డి.ఓ.సి లోని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆధ్యక్షతన సీ.ఎం. కప్ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీ స్థాయిలో ఈ నెల 7, 8వతేదీల్లో, మండల స్థాయిలో 10, 12వ తేదీల్లో,జిల్లా స్థాయిలో 16 నుంచి 21వ తేదీ వరకు పోటీలుఉంటాయని పేర్కొన్నారు. ఆయా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు https:// cmcup2024.telangana .gov.inలో పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఓటీపీ లేకుండా అయితే https://cmcup2024. telangana.gov.in/offlineregister/156లో నమోదుచేసుకోవాలని సూచించారు. ఈ లింక్ ఈ నెల 6వతేదీ వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.క్రీడా సంఘాల బాధ్యులు, పీఈటీ, పీడీలు క్రీడాకారుల వివరాలు పొందుపరచాలని సూచించారు.ఈ సమావేశంలో డి.వై.ఎస్.ఓ జ్యోతి, ఇంటర్ మీడియెట్ అధికారి, మహబూబాబాద్, నెల్లికుదురు, డోర్నకల్, తొర్రూరు మునిసిపల్ కమిషనర్లు, నోముల రవీందర్, శాంత కుమార్, నరేష్ రెడ్డి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ద్వితీయ వార్షికోత్సవం జరుపుకున్న అయ్యప్ప పరపతి సంఘం



శాయంపేట, డిసెంబర్ 4, ( సూర్య న్యూస్ ) : మండల కేంద్రంలోని అయ్యప్ప పరపతి సంఘం ద్వితీయ వార్షికోత్సవం సంఘ అధ్యక్షులు గురు స్వామి సామల బిక్షపతి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సామల బిక్షపతి మాట్లాడుతూ అయ్యప్ప మాల ధారణ మరియు శబరిమల యాత్ర ఖర్చులు నిమిత్తం సంఘ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.,5000 ల చొప్పున 50 మంది సంఘ సభ్యులకు అందజేశారు.పరపతి సంఘం ద్వారా పొదుపు చేసే అయ్యప్ప స్వాములకు అన్ని విధాల సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు దిద్ది రమేష్, కార్యదర్శి బొల్లపెల్లి సదానందం,కోశాధికారి మార్త సుమన్,వినుకొండ రాజ్ కుమార్, బాసాని బాలకృష్ణ, గట్టు కిషన్, గోరంట్ల ప్రశాంత్, వనం రమేష్, శ్రీకాంత్,సంఘ సభ్యులు పాల్గొన్నారు

## నూతన చెక్ డ్యామ్ నిర్మాణానికి స్థల పరిశీలన

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి



పరకాల రూరల్ డిసెంబర్ 4 మేజర్ న్యూస్: పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల మండలం పైడిపల్లి గ్రామ రెవెన్యూ శివారు ప్రాంతంలో ఉన్న చలివాగు వద్ద నూతన చెక్ డ్యాం నిర్మాణానికి సంబంధిత ఇరిగేషన్ అధికారులు డి ఈ శ్రీనివాస్ ఏఈ విన్సెంట్ బాబు తో కలిసి స్థల పరిశీలన చేయడం జరిగింది. పరకాల సింగల్ విండో డైరెక్టర్ నాగుల అశోక్ పరకాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి, మాజీ ఉప సర్పంచ్ మాచవేన రాజు, రైతులు గుండెబోయిన వీరన్న, బండి కుమార్,ఈర్ల అశోక్,ఎర్రవేన బసువయ్య, మాచవేన అజయ్, వంగ బిక్షపతి, దామెర రాజయ్య, పసుల మహెందర్, నంబర్ మల్లయ్య,అబ్బాస్, సాంబమూర్తి, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్రం బీసీల లెక్కలు తేల్చాల్సిందే



### బీసీల జనాభా దమాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్ ఇవ్వాలి.

### వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు.

హసన్పర్తి, డిసెంబర్ 4 , మేజర్ న్యూస్ (సూర్య). కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 5వ తేది రోజున ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద చేపట్టనున్న మహాధర్నా కార్యక్రమానికి కాజిపేట్ రైల్వే స్టేషన్ నుండి బయలు దేరుతున్న బీసీ విద్యార్థి సంఘం నాయకులకు జెండా ఊపే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. కేంద్రం త్వరలో చేపడుతున్న జనాభా లెక్కల్లో బీసీల కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. దేశంలో సగభాగానికి పైన ఉన్న బీసీలకు గణాంకాలు లేని కారణంగా విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక మరియు సామాజిక రంగాల్లో వెనుకబడి పోతున్నారని అన్నారు. ఎప్పుడో బ్రిటిష్ ప్రభుత్వం హయాంలో బీసీలు లెక్కలు తీయడం జరిగిందని ఆ జనాభా లెక్కల ప్రకారం ఇప్పటికి రిజర్వేషన్ అమలవుతున్నాయని, దీనివలన బీసీ లకు తీరని అన్యాయం జరుగుతుంది అని అన్నారు. కేంద్రం ఖచ్చితంగా బీసీల లెక్కలు తీయాల్సిందేనని డిమాండ్ చేశారు. డిసెంబర్ 5వ తేదీ రోజున ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల కులగణన చేపట్టాలని ప్రధాన డిమాండ్ తో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీల మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా బీసీ ముఖ్య నాయకులు హాజరవుతున్నారని అన్నారు. ఢిల్లీకి బయలుదేరిన వారిలో బీసీ విద్యార్థి సంఘం కేయూ ఇంచార్జ్ ఆరేగంటి నాగరాజు గౌడ్, బొస్క నాగరాజు , ముత్యాల సాయి గౌడ్, శ్రీకాంత్, మహేందర్, మహేష్, వినోద్, సాయి వరుణ్, అనిల్, తదితరులు ఉన్నారు.

# కలెక్టరేట్ ముందు ఆశా వర్కర్ల ధర్నా




### ఆశాలకు ఫిక్స్డ్ వేతనం రూ 18,000/- చెల్లించాలి

### సిఐటియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి

వరంగల్ ప్రతినిధి డిసెంబర్4 మేజర్ న్యూస్(సూర్య)ఆశా వర్కర్ల కు కనీస వేతనం చెల్లించడం తో పాటు లెప్రసీ,పల్స్ పోలియో,టిబి బకాయి పారితోషికాలు చెల్లించి పని భద్రత కల్పి స్తూ ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని సిఐటియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి అన్నారు.బుదవారం వరంగల్ జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు చినగారి రాణి అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి హజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని అన్నారు.ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, లెప్రసి, పల్స్ పోలియో, టిబి బకాయి పారితోషికాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా కార్యకర్తలు గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని,వీరు మాతా శిశు మరణాల రేటు తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు అన్నారు.కావున ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం లో కీలక భూమిక పోషిస్తున్న ఆశా వర్కర్లకు ప్రభుత్వం అండగా నిలబడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల లు ప్రజా సంఘాల నాయకులు, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వంద పడకల హాస్పిటల్ భవనం ప్రారంభానికి మోక్షం ఎప్పుడు?

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి

పరకాల రూరల్ డిసెంబర్ 4 మేజర్ న్యూస్: పరకాల వంద పడకల హాస్పిటల్ నూతన భవన నిర్మాణం చేపట్టడానికి శంకుస్థాపన చేసి మూడు సంవత్సరాల కావస్తున్న ఇప్పటివరకు పూర్తి కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి విమర్శించారు. బుధవారం సిపిఎం ప్రజా సంఘ నేతలు హాస్పిటల్ భవన నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు.గత ప్రభుత్వం హయాంలో 2022 సంవత్సరంలో,3500.00 లక్షల వ్యయంతో వంద పడకల నిర్మాణము చేపడితే, ఇప్పటివరకు పనులు పూర్తికాక పోవడం, నాణ్యత లేకుండా నిర్మాణం చేపట్టడం పట్ల ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం కనబడుతుందని, నిర్మాణ పనులు నత్తనడకన నడవడం వల్లే సరైన సమయం కు పూర్తి కాలేకపోతుందని, తొందరలోనే ప్రజలకు సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొస్తామని ప్రారంభించే ముందు చెప్పిన ప్రజా ప్రతినిధులు, ఇచ్చిన మాటను నిలుపుకోలేకపోయారని, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు లేక చాలామంది ప్రైవేటు హాస్పటల్ ను సంప్రదిస్తున్నారని, ప్రైవేటు హాస్పిటల్ ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నాయని, ప్రభుత్వ హాస్పిటల్లో ప్రజలకు సరిపడ సౌకర్యాలు ఉంటే



ప్రైవేటు హాస్పిటల్ కు వెళ్లాల్సిన అవసరం ఉండకపోయేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పట్ల దృష్టి సారించాలని, వెంటనే పనులు పూర్తిచేసి వైద్య సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తిరుపతి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పరకాల పట్టణ కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి, కొమురయ్య, సాంబయ్య, పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా అల్లకొండ కుమార్



చిట్యాల డిసెంబర్ 4 మేజర్ న్యూస్: యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన అల్లకొండ కుమార్ బుధవారం ఎన్నికయ్యారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం ముగ్గురు పోటీ పడగా ఆన్ లైన్ ఓటింగ్ ద్వారా అల్లగొండ కుమార్ ఎన్నికైనట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి తెలిపారు. తనకు మద్దతుగా నిలిచి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి రావడానికి కృషి చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులకు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా, మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్టీసీ బస్సు లారీ ఢీ డ్రైవర్లకు తీవ్ర గాయాలు 20 మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలు



తాడ్వాయిడిసెంబర్ 04మేజర్ న్యూస్ సూర్య పసర తాడ్వాయి మార్గమధ్యలోని జనగలంచ వాగు సమీపంలో జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు లారీ ఎదురుగా ఢీకొన్న సంఘటన బుధవారం సాయంత్రం జరిగింది.తెలిసిన వివరాల ప్రకారం మంగపేట నుంచి హనుమకొండ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు పసర వైపు నుంచి ఏటూరు నాగారం వైపు పైపుల లోడుతో వెళ్తున్న లారీ మరో వాహనాన్ని ఓవర్టేక్ చేస్తున్న క్రమంలో రెండు వాహనాలు ఢీకొన్నాయి దింతో లారీ బస్సు డ్రైవర్లకు తీవ్ర గాయాలు అయ్యాయి.వీరితో పాటు మరో 20 మంది ప్రయాణికులకు కాళ్లు చేతులు ముఖంలపై స్వల్ప గాయాలు అయ్యాయి.క్షత గాత్రులను తాడ్వాయి పోలీసులు ములుగు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. ఈ సంఘటనతో ఇరువైపుల సుమారు కిలోమీటర్లు దూరం వరకు వాహనాలు నిలిచిపోయాయి. దీంతో తాడ్వాయి ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి మంగపేట వైపు వెళ్లాల్సిన వాహనాలను పసర నుంచి నార్లాపూర్ మేడారం తాడ్వాయి మీదుగా ఏటూరు నగరం వైపు వెళ్లే విధంగా రాకపోకలను పునరుద్ధరించారు. డ్రైవర్ల పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# పంట నష్ట పరిచిన కానిస్టేబుల్ పై చర్య తీసుకోవాలి

## బెదిరింపులకు గురిచేస్తున్న కానిస్టేబుల్ విష్ణువర్ధన్ రెడ్డి

శాయంపేట,డిసెంబర్ 4,( సూర్య న్యూస్): మండలంలోని వసంతాపూర్ గ్రామానికి చెందిన రైతు చల్ల అశోక్ రెడ్డి తనకు ఉన్నటువంటి సర్వేనెంబర్ 44 5 లో వరి పంట సాగు చేస్తుండగా అదే గ్రామానికి చెందిన కానిస్టేబుల్ గా పనిచేస్తున్న విష్ణువర్ధన్ రెడ్డి సాగు చేసుకుంటున్న 20 గుంటలలో కూలీలను పెట్టి పంట నాశనం చేశాడని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా అతనిపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా బుధవారం చల్లా అశోక్ రెడ్డి, తన భార్య రమ తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ వంశపారంపర్యంగా తన తండ్రి నుంచి వచ్చిన కొప్పుల శివారులోని పెద్ద చెరువు ప్రక్కన గల వ్యవసాయభూమిలో గత 40 సంవత్సరాలుగా పంట సాగు చేస్తున్నానని తెలిపారు. గత రోజుల క్రితం ఇదే గ్రామానికి చెందిన కానిస్టేబుల్ విష్ణువర్ధన్ రెడ్డి తను లేని సమయంలో కొంతమంది కూలీలతో వచ్చి తను సాగు చేస్తున్న పొలంలోని 20 గుంటలలో వరి పంటను ధ్వంసం చేసి దౌర్జన్యానికి పాల్పడ్డాడని అన్నారు. ఇట్టి విషయాన్ని పక్క రైతు అయిన చల్ల గణపతి రెడ్డి తనకు ఫోన్ ద్వారా తెలియజేసారని, దీంతో 100 డయల్ కు ఫోన్ చేయగా స్థానిక పోలీసులు వచ్చి కూలీలను విచారణ చేశారని విష్ణువర్ధన్ రెడ్డి పై కేసు నమోదు చేస్తామని ఎస్ఐ ప్రమోద్ కుమార్ తెలిపారని కానీ ఇంతవరకు అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. భూమికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, ప్రభుత్వం ద్వారా పొందిన పట్టా పాస్



బుక్ కూడా ఉన్నాయని తెలిపారు. దీనిపై పరకాల ఏసీపీకి కూడా ఫిర్యాదు చేశానని అయినా కూడా తనకు న్యాయం జరగడం లేదని వాపోయాడు. కాజీపేట పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న విష్ణువర్ధన్ రెడ్డి ఎప్పుడు వసంతపూర్ గ్రామంలోనే ఉంటూ తన కుటుంబంతో కలిసి మాపై దౌర్జన్యానికి పాల్పడుతూ, చంపుతానని బెదిరిస్తున్నాడని అన్నాడు. వరి పంటను ధ్వంసం చేసిన విష్ణువర్ధన్ రెడ్డి పై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,నష్ట పరిహారం చెల్లించాలని అన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి నుండి తనకు తన కుటుంబానికి ప్రాణహాని ఉందని తమకు ఏసిపి, పోలీసు వారె రక్షణ కల్పించాలని వేడుకున్నాడు.దీనిపై ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ ను వివరణ కోరగా ఇద్దరి పరస్పర ఫ్రియాది మేరకు విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

# విలీన గ్రామాల అభివృద్ధి పనులకు ముందడుగు






## 3 కోట్ల 11లక్షల రూపాయలతో సిసి రోడ్లు,డ్రైనేజీ ల శంకుస్థాపన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వరంగల్ ప్రతినిధి డిసెంబర్4 మేజర్ న్యూస్(సూర్య)వర్ధన్నపేట నియోజకవర్గం లోని విలీన గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ద్వారానే జరుగుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం రోజున 43వ డివిజన్ పరిధిలోని పలు కాలనీల సుమారు 3కోట్ల 11 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్ మరియు డ్రైనేజ్ నిర్మాణ పనులకు నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దశల వారిగా అన్ని డివిజన్ల లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తామని అన్నారు. రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి కానీ నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య మా దృష్టి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలో అభివృద్ధి జరుగుతోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచమని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్నీ గుర్తు చేశారు.అలాగే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్విని తనాజి వాకడే స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఈదుర్ల అరుణ విక్టర్, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మానీ శేఖర్ రావు, మండల అధ్యక్షుడు వడ్డేపల్లి ప్రకాష్, డివిజన్ అధ్యక్షుడు చింత ప్రకాష్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు గంట నరేందర్ రెడ్డి, కొమురెల్లి యాదవ్, సుభాకర్ యూత్ నాయకులు శివరాంకృష్ణ, బాబ్జి,నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు కెవిపిఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం పై సవాల్ సెమినార్




హసన్పర్తి, డిసెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య). సి ఐ టి యు కె .వి .పి .ఎస్ హసన్ పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం పై సవాల్ సెమినార్ సవాల్ సెమిన బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా ఘనమైన నివాళులు అర్పించిన అనంతరం 75 సంవత్సరాల స్వతంత్ర చరిత్ర భారత రాజ్యాంగ పై సవాల్ సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్ సిఐటియు మండల కార్యదర్శి పుల్ల అశోక్ అధ్యక్షత న జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సిఐటియు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్ కెవి పి స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ హాజరు అయి మాట్లాడుతూ.. దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకిక, ప్రజాస్వామ్య అందించాలని రూపొందించిన మన భారత రాజ్యాంగ 1949 నవంబర్ 26న ఆమోదించబడిన ప్రాథమిక హక్కులని తెలియజేయడం కోసం ఎస్సీ ఎస్టీ వెనుకబడిన తరగతుల ప్రజలందరికి యొక్క హక్కులు కాపాడడం కోసం నిరంతరం రాజ్యాంగాన్ని కాపాడటం కోసం అహర్నిశలు కృషిచేయాలన్నారు ఈ దేశంలో ప్రజలు ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల వ్యవస్థలో ఇప్పటికీ అనేక రకాల వివక్షత రూపాలు ప్రేమ వివాహం చేసుకున్న దళిత మహిళలు, దళితులపై, అత్యాచారాలు దాడులు, కుల బహిష్కరణలు, కుల కట్టుబాట్లు, దేశంలో నిరంతరం ఏదో ఒక రకమైన మతపరమైన, కుల పరమైన, ప్రాంతం పరమైన మనిషిని మనిషిగా చూడలేని వ్యవస్థ లో ఉన్నామని గత పది సంవత్సరాలు బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి కులం పేరుతో మతం పేరుతో దాడులు చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలు భారతీయ పౌరులకి పౌరుని యొక్క విధులలో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 అధికరణలో మనుషులంతా సమానమే అనే 3,5 వరకు ప్రాథమికుల హక్కుల అవగాహన కల్పించకపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా భారత రాజ్యాంగాన్ని అవగాహన చేసుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత దళితులుగా,కార్మికులుగా మనందరిపై ఉన్నదన్నారు. అప్పుడే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేసిన వాళ్ళం అవుతామని కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టి. ఉప్పలయ్య మాట్లాడుతూ.. రాజ్యాంగ పీఠికలో ఉన్న ముఖ్యమైన అతి ప్రాథమికమైన అంశాలని 75 సంవత్సరాలుగా నిరక్షరాస్యులుగా నిర్భాగ్యులుగా ఆర్థిక పునాది లేని వారిగా ఉన్న ప్రజలకి తెలియక పోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర చరిత్ర కలిగిన భారత రాజ్యాంగాన్ని వ్రాసిన ప్రపంచ మేధావి కలిగిన వ్యక్తి అంబేద్కర్ అని అక్కడికి వెళ్లి కలవండి అని కోరగా గాంధీ విదేశీ పర్యటన తిరిగి వచ్చి నిర్మాణ సభ ఏర్పాటు చేసి అధ్యక్షుడిగా చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చింది. నాడు 395 ఆర్టికల్ 22 భాగాలుగా 9 షెడ్యూల్స్ కలిగిన తర్వాత జరిగిన మార్పులు ఇప్పటికీ 13 సార్లు సవరించడం జరిగింది. 2006 జూన్ 6న నాటికి 44 ఆర్టికల్స్ 12 షెడ్యూల్లో తోపాటు 26 భాగాలు ఏర్పడ్డాయని భారతదేశపు మారిన శాసనం చాలా ముఖ్యమైనది మూడు నాలుగు భాగాలుగా చాలా ప్రాథమిక గలవి మూడు ఐదు భాగాలలో పౌరుల ప్రాథమిక హక్కుల గురించి ప్రభుత్వాలు సాధించాల్సిన లక్ష్యాల గురించి వివరించి ఈ రెండు భాగాలు రాయబడినవి రాజ్యాంగానికి గుండెకాయ లాంటివన్నారు. రాజ్యాంగంలో ప్రధానంగా ప్రవేశిక ప్రాథమిక ఆదేశిక సూత్రాలు రిజర్వేషన్లకి సంబంధించిన శాసనాలు దేశంలో సర్వసత్య, సామాన్య, లౌకిక ,ప్రజాస్వామ్య ఇప్పటికీ స్వతంత్రం వచ్చిన నాటి నుంచి అమలు కాకపోవడంతో పాటు ఎలాంటి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం లేకపోవడం వల్ల వెనుకబడిన తరగతులకు సంబంధించిన ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు అనేక రకాల వివక్షిత రూపాలకి గురవుతున్నారు. నిరంతరం రోజువారిగా ఏదో ఒక గ్రామంలో, పట్టణంలో, మారుమూల ప్రాంతంలో అత్యాచారాలు దాడులు బహిష్కరణలు కులబహిష్కరణలు మతబహిష్కరణలు మతోన్మాదం పేరుతో అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని ఆయనఅన్నారు. ఇప్పటికైనా రాజ్యాంగ పీఠికలో ఉన్న ప్రాథమికమైన హక్కులని పౌరుని యొక్క విధులని ప్రజాస్వామ్య పాలకవర్గ ప్రభుత్వాలలో ప్రభుత్వాలు తీసుకోవాల్సిన ప్రభుత్వాలు కల్పించాల్సిన ఆర్థిక అవసరాలని విద్య వైద్యం అభివృద్ధి సంక్షేమ ఫలాల పేరుతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇంకా ప్రజల్ని మోసం చేస్తూనే ఉన్నాయి. అందువల్ల వెనుకబడిన నిరక్షరాశులకి భారత రాజ్యాంగం ఏర్పడిన నుంచి జరుగుతున్న న్యాయ అన్యాయాలని స్వేచ్ఛ సమానత్వాన్ని ఆర్థిక సమానత్వాకోసం, ప్రతి భారత దేశంలో ఉన్న పౌరుడు సమానం అనే ఆలోచనతో ముందుకు సాగడం కోసం, విద్యావంతులుగా మారడం కోసం నిరంతరం కృషి చేస్తుంది వివక్షత రూపాలపై నిరంతరం ఆందోళన పోరాటాలని ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో %+జెవీజ% హనుమకొండ జిల్లా అధ్యక్షులు బారు పట్ల మహేష్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు, నాయకులు మంద మల్లేశం, ఎర్ర నరేష్ , బొంకూరి నాగరాజ్, సంఘాల రాజు, అన్వేష్, రోహిత్, సుజాత, శ్రీలత, సందీప్, బిక్షపతి, సురేష్, దేవమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
### స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న



స్టేషన్ ఘనపూర్, నవంబర్ 4,మేజర్ న్యూస్(సూర్య):విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆర్డీవో డిఎస్ వెంకన్న అన్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలను బుధవారం ఆర్డీవో సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా భోజనం,బోధన విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజన విషయంలో నాణ్యతా ప్రమాణాలు లోపిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో,తహసిల్దార్ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం చేశారు.ఈకార్యక్రమంలో స్థానిక తహాశీల్దారు వెంకటేశ్వర్లు,ప్రిన్సిపాల్ మిసరుగండ్ల సంపత్ కుమార్,పీఈటి వంచ చంద్ర శేఖర్ రెడ్డి,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

### మండల యూత్ అధ్యక్షుడిగా మంద అనిల్



గీసుగొండ డిసెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య)యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గీసుగొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రడం భరత్ అనుచరుడు మంద అనిల్ మండల యూత్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ1093 ఓట్లు పోల్ అయ్యాయని, ఇతరులకు1081,1064 వచ్చాయని అన్నారు.తన గెలుపుకు కారణమైన రడం భరత్,యూత్ నాయకులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మంత్రి కొండా సురేఖను కలిసినట్లు తెలిపారు

### బల్దియా కమిషనర్ ను కలిసిన శిక్షణ ఐపిఎస్



వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 04 ,మేజర్ న్యూస్ సూర్య, వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు కేటాయించిన 2023 బ్యాచ్ కు చెందిన శిక్షణ ఐపిఎస్ మన్నాన్ భట్ బుధవారం బల్దియా కమిషనర్ డాక్టర్అశ్విని తానాజీ వాకడే ను క్యాంపు కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భం గా ఇరువురు నగర భౌగోళిక పరిధి తదితర అంశాల పై చర్చించారు.

### డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సెమిస్టర్
### తరగతులు ప్రారంభం

వరంగల్ డిసెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ దేశాయిపేట,లోని సి.కె.యం. ప్రభుత్వ కళాశాల అభ్యాసకుల సహాయ కేంద్రం లో డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2024-2025 విద్య సంవత్సరానికి డిగ్రీ మొదటి సెమిస్టర్ తరగతులుఈ నెల 8,14వ తేదీ ఆదివారం,రెండవ శనివారం నిర్వహించనున్నట్లు అభ్యాసకుల సహాయ కేంద్రం కో ఆర్డినేటర్ ఎస్. అనిల్ , ప్రిన్సిపాల్ డా. జి. శ్రీనివాస్ ఎఫ్.ఎ.సి ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు.

## అభివృద్ధి పనుల్లో పురోగతి అవసరం- నగర మేయర్ గుండు సుధారాణి




### ఇంజనీరింగ్ అధికారులతో అభివృద్ధి
### పనుల పురోగతి పై సమీక్ష

వరంగల్ టౌన్, డిసెంబర్ 0 4, మేజర్ ని సూర్య,నగరంలో వివిధ పథకాల కింద చేపట్టబడి కొనసాగుతున్న అభివృద్ధి పనుల లో పురోగతి అవసరం అని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియా వ్యాప్తంగా వివిధ డివిజన్ లలో వివిధ పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఏఈల వారిగా సమీక్షించిన మేయర్ పనులు కొనసాగే క్రమంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల నాణ్యతను పరీక్షించి నిర్దేశిత నిర్మాణ ప్రమాణాలను పాటించేలా చూడాలని తెలిపారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేసేలా గుత్తేదారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈలు శ్రీనివాస్, మహేందర్ , సంతోష్ బాబు, డిఈలు కార్తీక్ రెడ్డి, రవికిరణ్, కృష్ణమోహన్, శివానంద్ తో పాటు ఏఈలు డిబిలు తదితరులు పాల్గొన్నారు

## మెరుగైన విద్యుత్ సరఫరాచేయడమే ఏకైక లక్ష్యం

### విద్యుత్ శాఖ ఏఈ శివకుమార్



స్టేషన్ ఘనపూర్,డిసెంబర్4,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శివునిపల్లి విద్యుత్ శాఖ ఏఈ శివకుమార్ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వేలాడుతున్న తీగలను గుర్తించి మిడిల్ స్తంబాలు నాటించి,తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ నియంత్రికల గద్దెల ఎత్తును పెంచి ప్రమాదాలు తలెత్తకుండా చేశారు. ఈసందర్భంగా ఏఈ మాట్లాడుతూ విద్యుత్ వినియోగ దారులకు సరఫరాలో ఎలాంటి ఇబ్బంది ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే పై అధికారుల సహకారంతో ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించి మెరుగైన విద్యుత్ సరఫరా అందిస్తామన్నారు. రెట్కతులు బోరుబావుల దగ్గర ఆటోమేటిక్ స్టాటర్లను తొలగించి కెపాసిటర్లను అమర్చుకుని విద్యుత్ సరఫరాను ఆదా చేయాలన్నారు. అలాగే ఈ సంవత్సరపు బోరుబావుల సర్వీస్ చార్జీలను ఈనెలలోనే చెల్లించి బకాయిలు లేకుండా చూడాలన్నారు.ఈసందర్భంగా తమ సమస్యలు గుర్తించి ఏఈ స్వయంగా వచ్చి పరిష్కరించినందుకు రెట్కతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ కొమురయ్య, లైన్మెన్ సాయిబాబు,ఏఎల్ఎం సురేందర్,అన్మ్యాండ్ ప్రనయ్, రైతులు బి.లక్ష్మారెడ్డి,బి.మధుసూదన్ రెడ్డి,కే.మల్లయ్య,జె.వెంకటేశం,దాసరి రాజు,దాసరి ఎల్లయ్య,ఎం.రమేష్, ఎల్.సోమయ్య,కే.ఉప్పలయ్య, ఎల్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజీపీ గా లక్కం శంకర్





పరకాల, డిసెంబర్ 04, సూర్య న్యూస్ పరకాల లోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పనిచేస్తున్న లక్కం శంకర్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా ఉత్తర్వులు జారీ కాగా బుధవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లక్కం శంకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రేవూరి కి రుణపడి ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తక్కలపల్లి స్వర్ణలత, మాజీ ఎంపిటిసి పి. మల్లారెడ్డి, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ,ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ అల్లం రఘు నారాయణ, మచ్చ సుమన్, ఉడుత సంపత్, మడికొండ సంపత్, కోడెపాక ఐలయ్య, బొచ్చు జెమిని, బొచ్చు మోహన్ ,నాగుర్ల శ్రీనివాస్, లక్కం వసంత తదితరులు పాల్గొన్నారు.

# హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధికి సహకరిస్తా





### అయ్యప్ప ఆశీస్సులతో అభివృద్ధికి కృషి

### పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

### ఘనంగా సామూహిక కన్నె స్వాముల పూజ

తొర్రూర్ డిసెంబర్ 4మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూరు డివిజన్ కేంద్రంలో మహబూబాబాద్ రోడ్ కెవిబి నగర్ లో కొలువై ఉన్న హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయం లో ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజు ఉదయం 9.00 గంటల నుండి కన్ని స్వాముల పూజా మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ మహోత్సవం కు స్థానిక ఎమ్మెల్యే ముఖ్యఅతిది గా విచ్చేసి పూజ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఈ కన్ని స్వాములతో ప్రత్యేక పూజ నిర్వహించడం భక్తి భావాన్ని పెంపోందింప జేయడం అభినందనీయం అన్నారు. దేవాలయ అభివృద్ధికి సహకరిస్తానని అయ్యప్ప ఆశీస్సులతో పట్టణ,నియోజక వర్గం అభివృద్ధికి కృషి చేస్తా నని ప్రజలకు అయ్యప్ప దీవెన లు ఉండాలని స్వామి వారికీ ప్రత్యేక పూజలు చేశారు. సీనియర్ గురుస్వామి మాజేటి నరసింహారావు, కేరళ తాంత్రి వర్యులు రంజిత్ పొట్టి లు అయ్యప్ప స్వామి వారికి పంచామృతాలు, వివిధ పళ్ళు గంధం, విభూతి సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు మంత్రోక్తంగా, తాంత్రికవిధానం లో, స్వామి వారి చరిత్ర, పడిపూజ పడిపాట భజన పాటలతో ఉత్సాహంగా నిర్వహించారు. సీనియర్ గురుస్వామి మాజేటి నరసింహారావు, మాట్లాడుతూ కన్ని స్వామి అంటే స్వామికి ఎంతో ప్రియం అని మాలిగై పురాత్తమ్మ కు మాట ఇచ్చిన ప్రకారం ఎప్పుడైతే నా దర్శనం కు మొదటి సారి మాల వేసుకున్న కన్ని స్వామి రాడో ఆ యేడు నిన్ను వివాహం చేసుకుంటా అని మాట ఇచ్చాడని ఇందుకు తార్కనం గా ఆ స్వామి శరంకుత్తి లో కన్ని స్వామి కుచ్చిన బాణంలను చూసి వెనుతిరిగి వెళ్లిపోతడని నాటి నుండి నేటి వరకు ప్రతి యేడు లక్షలాది మంది స్వాములు మాలధారణ చేసుకొని 41రోజులు కఠిన దీక్ష నియమాలు పాటిస్తూ స్వామి అనుగ్రహం కు పాత్రులు అవుతున్నారని అన్నారు. మొదటిసారి అయ్యప్ప మాల ధరించిన కన్ని స్వాములు గురు స్వాములతో పాటు ఈ పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రాంచంద్రయ్య, ఆలయనిర్వహణ కమిటీ బాధ్యులు దారం ప్రసాద్ బిజ్జాల వెంకటరమణ వల్లపు మధు రేగురి శ్రీను,ఇమ్మడి రాంబాబు,తల్లాడ హీరాధర్, దొడ్డ రఘు, కందుకూరు హరి ప్రసాద్, అన్నదాత చీదర మహేష్ నీలిమ, దారం లత సీనియర్ స్వాములు,కాంగ్రెస్ నాయకులు సుంచు సంతోష్, హమ్య నాయక్, విజయ్ పాల్ రెడ్డి, కొనుగంటి కృపాకర్ రాజు, బిజ్జాల అనిల్, చింతల సురేష్ నిమ్మల శేఖర్, బట్టి కమల్ ట్రస్ట్ సభ్యులు, విగ్రహ దాతలు, మెట్టు దాతలు, భక్తులు, సివిల్ స్వాములు,సుమారు వేయి మంది పాల్గొన్నారు.

## అలరించిన శ్రీ దత్త కూచిపూడి విద్యార్థుల నృత్యాలు

వరంగల్ లీగల్: డిసెంబర్ 4 :మేజర్ న్యూస్ (సూర్య) కార్తీక మాస దీపోత్సవం సందర్భంగా శ్రీ భద్రకాళి దేవస్థాన ప్రాంగణంలో ఈనెల1న నిర్వహించిన కూచిపూడి శాస్త్రీయ నృత్యాలు ఆద్యంతం అలరించాయి. హైదరాబాద్ మియాపూర్ ప్రాంతానికి చెందిన శ్రీ దత్త కూచిపూడి అకాడమీ విద్యార్థినులు శాస్త్రీయ నృత్యాలు వివిధ రీతులలో ప్రదర్శించి ఆహుతులను ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా అకాడమీ వ్యవస్థాపకురాలు, కూచిపూడి నృత్య శిక్షకురాలు శ్రీమతి గాడి చర్ల స్నేహ రామచందర్ మాట్లాడుతూ శ్రీ భద్రకాళి దేవస్థాన సన్నిధిలో తమ అకాడమీ విద్యార్థులచే శాస్త్రీయ నృత్యాలు ప్రదర్శించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.అనంతరం హనుమకొండకు చెందిన ప్రముఖ సంగీత విద్వాంసులు ప్రొఫెసర్ వెనుక పల్లి తిరుపతయ్య శ్రీ దత్త కూచిపూడి అకాడమీ శిక్షకురాలు స్నేహ రామచంద్రన్ ను పరిచయం చేస్తూ, ప్రఖ్యాత కూచిపూడి నృత్య శిక్షకులు వెంపటి చిన్న సత్యం శిష్యురాలని, నాట్య మయూరి, నాట్య వసంత, నాట్యపరిమల నాట్య విశారద, నాట్య కళా ప్రపూర్ణ ,నాట్య చూడామణి వంటి




ఎన్నో అవార్డులను స్నేహ రామచందర్ కైవసం చేసుకున్నారని, తెలంగాణ రాష్ట్ర లేప్రా సొసైటీ బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్నారని, కేంద్ర ప్రభుత్వ ఢిల్లీ దూరదర్శన్ బి గ్రేడ్ ఆర్టిస్టుగా గుర్తింపు పొందారన్నారు. అకాడమీ విద్యార్థినిలు అద్భుత ప్రతిభ కనబరిచి నృత్య రీతులను ప్రదర్శించారని విద్యార్థులను కొనియాడారు.

## సీఎం కప్ క్రీడల కోసం అన్ని ఏర్పాట్లు చేయాలి

### ఎంపీడీవో ఎల్ భాస్కర్

గణపురం, రూరల్ డిసెంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య:రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 7 నుండి జనవరి 2 వరకు నిర్వహించనున్న సీఎం కప్ క్రీడలకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవో ఎల్ భాస్కర్ అన్నారు. బుధవారం ఆయన పంచాయతీ కార్యదర్శి విజయేందర్ తో కలిసి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలోని మైదానాన్ని పరిశీలించి పిఈటి సరితను అడిగి తెలుసుకున్నారు. క్రీడల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వచ్చే ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పాఠశాల గదులను పరిశీలించారు. ఈ నెల 7,8 తేదీల్లో గ్రామ పంచాయితీ స్థాయిలో క్రీడా పోటీలకు ఈ నెల 7,8 లోపు ఆన్లైన్ లో cmcup2024.telangana.gov.in లో పేరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని క్రీడాకారులకు విజ్ఞప్తి చేశారు.



## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పొన్నం శ్రీకాంత్






నర్సింహులపేట డిసెంబర్ 4 సూర్య మేజర్ న్యూస్. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పొన్నం శ్రీకాంత్. మండల కేంద్రానికి పొన్నం శ్రీకాంత్ ఘన విజయం సాధించడం బొజ్జన్నపేట గ్రామానికి చెందిన నాగేల్లి ముఖేష్ మండల యూత్ ఉపాధ్యక్షులుగా, మండల సహాయ కార్యదర్శిగా ఉపేందర్ గౌడ్, డోర్నకల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రేఖ అనిల్ పట్ల కాంగ్రెస్ నాయకులు మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

### వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర



గణపురం, రూరల్ డిసెంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కర్కపల్లి గ్రామంలో బుర్ర వెంకన్న అకాల మృతి చెందగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బుధవారం రాత్రి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బుర్ర వెంకన్న మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## యువ వికాస విజయోత్సవ సభకు తరలి వెళ్లిన తాడిచర్ల కాంగ్రెస్ నాయకులు

మల్హార్, డిసెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య:- కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భానుసారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రుల ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన పెద్దపెల్లి జిల్లాలో బహిరంగ సభకు మల్హార్ మండలంలోని తాడిచర్ల మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు ఇందులో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కే సారపు చంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ , ఇందారపు చంద్రయ్య, యువ నాయకులు రావుల అంజి, ఇందారపు ప్రభాకర్, బూడిద ఎల్లయ్య, ఇందారపు భూమయ్య,కేసారపు లింగయ్య, నాగరాజు, ఒంటేరి రాకేష్ ఆశీర్వాదం, రాజు, ఇందారపు రాకేష్, రంజిత్, చిన్న రాకేష్, హరిజనవాడ నుంచి అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

## ముస్తాబవుతున్న శ్రీ గణపతి దత్తాత్రేయ సహిత సాయిబాబా దేవాలయం




### ఈనెల 7న 15వ వార్షికోత్సవం
### ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు
### హాజరుకానున్న ఎమ్మెల్యే గండ్ర దంపతులు

గణపురం డిసెంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని శ్రీ గణపతి దత్తాత్రేయ సహిత సాయిబాబా దేవాలయం వార్షికోత్సవానికి ముస్తాబవుతుంది ఈనెల 7వ తేదీన నిర్వహించే 15వ వార్షికోత్సవానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పద్మ దంపతులు హాజరుకానున్నారు. వార్షికోత్సవం సందర్భంగా ఉదయం 5 గంటలకు కాగడ హారతి ఏడు గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం అష్టోత్తర శతనామార్చన, సహస్రనామార్చన, మధ్యాహ్నం 12 గంటలకు ఆరగింపు మధ్యాహ్న హారతి, ఒంటిగంటకు మహా అన్నదానం అయ్యప్ప స్వాములకు బిక్ష, సాయంత్రం 6 గంటలకు సంధ్య హారతి, ఎనిమిది గంటలకు శేజ హారతి నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు వినయ్ తెలిపారు.

## కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షులుగా కోయిల క్రాంతి



రేగొండ,డిసెంబర్04(మేజర్ న్యూస్ సూర్య): రేగొండ మండలం కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షులుగా కోయిల క్రాంతి ఎన్నికయ్యారు. గత నెలలో ఆన్లైన్లో యువజన సంఘం ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో మండలం నుండి ఐదుగురు పోటీ చేయగా నారాయణపురం గ్రామానికి చెందిన కోయిల క్రాంతికి 741 ఓట్లు పోలయ్యాయి. ప్రత్యర్థి వీరు నాయక్ పై 217 ఓట్ల మెజార్టీతో క్రాంతి ఘనవిజయం సాధించారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన క్రాంతికి మండలంలోని పలువురు నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కోయిల క్రాంతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసిన యువజన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. యువజన సంఘం అధ్యక్షులుగా పోటీ చేసేందుకు సహకరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

## అనాధ పిల్లలకు అండగా ఆర్థిక సహాయం



చిట్యాల, డిసెంబర్ 4 మేజర్ న్యూస్:రేగొండ మండలం రేపాక గ్రామానికి చెందిన పొనగంటి చేరాలు( 45) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులకు 40 వేల ఆర్థిక సాయం అందజేశారు. హైస్కూల్లో చదువుకున్న 10వ తరగతి 1994 -95 బ్యాచ్ మిత్ర బృందం సభ్యులు అంతా కలిసి ఆ బాదిత కుటుంబాన్ని పరమర్శించి రూ. 40 వేలు ఆర్థిక సాయం చేశారు. మాజీ ఎంఈఓ పగడాల ఐలయ్య చేతుల మీదుగా ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. తల్లిదండ్రులు లేని ఇద్దరు ఆడ పిల్లలకు అతనితో చదువుకున్న మిత్రబృం విరాళాలు సేకరించి ఆడ పిల్లలకు అండగా నిలిచి అందజేయడం పట్ల గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తోటకూరి భాస్కర్, ప్రధాన కార్యదర్శి క్యాతం రాజేందర్, కోశాధికారి బుర్ర తిరుపతి, ప్రచార కార్యదర్శి మండల సత్యం, మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, గుర్రపు తిరుపతి, చిలుకల సదానందం, ముత్యాల సాంబయ్య, పొనగంటి శ్రీనివాస్, గుర్రం చందు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు హార్వెస్టర్ దగ్ధం



చిట్యాల, డిసెంబర్ 4 మేజర్ న్యూస్: వరి కోస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని హార్వెస్టర్ దగ్ధమైన ఘటన బుధవారం మండలంలోని శాంతినగర్ శివారులో జరిగింది. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం కనపర్తికి చెందిన పత్తి శ్రీనివాస్ రెడ్డి హార్వెస్టర్ ను పెంట ఓదెలు వరి పొలం కోస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మండలంలోని కైలాపూర్, శాంతినగర్ గ్రామ శివారులో బుధవారం మధ్యాహ్నం వరి పొలం కోస్తున్న హార్వెస్టర్ ఇంజన్ లో షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒకేసారి మంటలు అంటుకున్నాయి. గమనించిన డ్రైవర్ రాజు తృటిలో ప్రమాదం నుండి తప్పించుకున్నాడు. దీంతో హార్వెస్టర్ మంటలు లేసి కాలిపోతుండగా సమాచారం తెలుసుకున్న చిట్యాల ఎస్సై జి శ్రావణ్ కుమార్ తమ సిబ్బందితో వెళ్లి రైతుల సాయంతో వ్యవసాయ మోటార్ పైపుల ద్వారా నీళ్లతో మంటలు ఆర్పి వేశారు. లేకుంటే వరి పొలాలు అంటుకొని పెద్ద ప్రమాదం చోటు చేసుకూనేదని రైతులు తెలిపారు.

## సీసీఐ పత్తి కొనుగోళ్లు మూడు రోజులు నిలిపివేత

### మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్,డిసెంబర్ 4,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని సిరి కాటన్ ఇండస్ట్రీస్,శివసాయి కాటన్ ఇండస్ట్రీస్ లో పత్తి అలాగే పత్తి గింజలు పేరుకుపోవడంవల్ల సీసీఐ వారు శుక్రవారం పత్తి కొనుగోలు చేయలేమని తెలిపారు.ఇందులో బాగంగా సీసీఐజిన్నింగ్ మిల్ వారి కోరిక మేరకు ఈ నెల 6 శుక్రవారం సెలవు ,7 శనివారం వారాంతపు సెలవు,8 ఆదివారం సాధారణ సెలవు కాబట్టి మూడు రోజులు పత్తి కొనుగోళ్లు నిలిపి వేయడం జరుగుతుందని వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,మార్కెట్ సెక్రెటరీ జన్ను భాస్కర్ బుధవారం తెలిపారు.కావున రైతులు తమ సరుకులను 9 సోమవారం రోజున పైన తెలిపిన పత్తి కొనుగోలు మిల్లులకు తీసుకురావాలని చైర్ పర్సన్ తెలియజేశారు.

## పట్టణంలో సైడ్ కాల్వ నిర్మాణ పనులను ప్రారంభం




భూపాలపల్లి టౌన్ : డిసెంబర్ 04, మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 6వ వార్డు క్రిష్ణకాలనీలో బుధవారం సీసి డ్రైన్, సైడ్ కాలువల నిర్మాణ పనులను వార్డు కౌన్సిలర్ ఎడ్ల మౌనిక కరాటే శ్రీనివాస్ లాంచనంగా ప్రారంభించారు. గతంలో సీసి, రోడ్లు, మిషన్ భగీరథ పైప్ లైన్, కొన్ని లైన్లలో సైడ్ కాలువలు, ఇప్పుడు తమ లైన్ లో సైడ్ కాలువల నిర్మాణ పనుల ప్రారంభం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్ మౌనిక శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు గొడిసెల మధూకర్ రెడ్డి, కాలనీవాసులు శీలం పోషం, సత్యనారాయణ, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా కోల్గూరి అనిల్



టేకుమట్ల డిసెంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన కోల్గూరి అనిల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా అత్యధిక మెజార్టీతో ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఇటీవల జరిగిన జాతీయ యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో మండల యూత్ అధ్యక్షునిగా పోటీలో ఉన్న నన్ను ఓటేసిగెలిపించిన, గెలిపించడం కోసం కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ కు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్ కు మండల జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు అని నూతనంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా ఎన్నికైన కొల్గురి అనిల్ తెలిపారు.

# హామీలను విస్మరిస్తున్న రేవంత్ సర్కార్



చిట్యాల, డిసెంబర్ 4 మేజర్ న్యూస్: 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీల పేరుతో అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను వంచించిందని బిజెపి రాష్ట్ర నాయకులు నాగపురి రాజమౌళి గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతల నిశిధర్ రెడ్డి లు అన్నారు. బుధవారం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతూ బిజెపి నాయకులు బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు నాగపురి రాజమౌళి గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతల నిశిధర్ రెడ్డి లు మాట్లాడుతూ ఆరు గ్యారంటీ ల హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆరు గ్యారంటీలను 420 హామీలను అమలు చేయడంలో రేవంత్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా గారడి విద్యలతో ప్రజలను వంచిస్తుందని మండిపడ్డారు. రైతులను, విద్యార్థులను, యువకులను, మహిళలను మోసం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరి తేరిందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టి ముఖ్యమంత్రి రేవంత్ మెడలు వంచి ప్రజల పక్షాన పోరాటం చేసి ఇచ్చిన హామీలను నెరవేర్చే దాకా ఉద్యమాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లామండల, నాయకులు మోరే రవీందర్ రెడ్డి, చెవ్వ శేషగిరి, గుర్రం నాగరాజు, తీగల జగ్గయ్య, గుండ సురేష్, చెక్క నర్సయ్య, సయ్యద్ గాలిఫ్, మైదం శ్రీకాంత్, గోపగాని స్వామి, దుగ్యాల రామచందర్, మాచర్ల రఘు, సాద సదానందం, సారంగపాణి, పెరుమండ్ల రాజు, గుండ మణీకుమార్, ర్యాకం శ్రావణ్, అశోక్ చారి, వివేక్, మార్త అశోక్, అనుప మహేష్, బుర్రి తిరుపతి, ఎలేటి వెంకన్న, నల్ల శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## క్షేత్రస్థాయిలో వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందం





నెల్లికుదురుడిసెంబర్ 4 మేజర్ న్యూస్(సూర్య) భారీ వర్షాలనేపథ్యంలోముంపు ప్రభావిత ప్రాంతాలలోపంట నష్టం తో పాటుదెబ్బతిన్న రోడ్లు,విద్యుత్ వ్యవస్థవంటివాటిని బుధవారం మండలంలోకేంద్ర, రాష్ట్రబృందం సభ్యులు క్షేత్రస్థాయిలో పర్యటించారు.అనంతరం వారు మాట్లాడుతూవరదల సమయంలోఅధికారులు చేపట్టిన సహాయక చర్యలు,లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను తరలించడానికిసహాయపడిన యంత్రాంగంగురించి వివరాలను సేకరించామని అన్నారు.పంట నష్టం వివరాలు,వరదల కారణంగా జరిగిన నష్టాలవివరాలనుక్షుణ్ణంగా పరిశీలించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారుల బృందంలో ప్రవీణ్,రవి,కుషాగ్ర,ఐశ్వర్య,ప్రదీప్ కుమార్,వరుణ్,సాయిబాబా ,పాల్,ఐషి,డిహెచ్ఓ మరియన్న,మండలాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి తడిసిన కొయ్యూరు రైతుల ధాన్యం





### సకాలంలో కొనుగోలు

### చేయకపోవడంతో తీరని రైతుల కష్టాలు

మల్హర్,4 మేజర్ న్యూస్ సూర్య:-సకాలంలో వ్యవసాయ సహకార సంఘం సొసైటీ అధికారులు రైతుల వారి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షాల కారణంగా రైతుల వరి ధాన్యం తడిసి ముద్ద అవుతున్నాయి బుధవారం రోజున వర్షం రావడంతో కొయ్యూరు గ్రామ రైతుల వరి ధాన్యం తడిసిపోయాయి ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం రైతులకు అనుకున్న సమయానికి కొనుగోలు చేయని కారణంగా రైతులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో పెట్టిన పెట్టుబడులు సైతం చేతికి అందక తీవ్ర ఇబ్బందుల్లో పడే అవకాశం ఉంది ఇకనైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందిచడం వలన రైతులకు నామమాత్రం మేలు జరిగే అవకాశం కొంతైనా ఉంది మేలుకో ప్రభుత్వ యంత్రాంగమా!

## భీమదేవరపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జక్కుల అనిల్ ఘన విజయం



భీమదేవరపల్లి డిసెంబర్ 4 మేజర్ న్యూస్ భీమదేవరపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఎలక్షన్లలో హోరాహోరీ గా ప్రచారాలు నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలను తలపించేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్గాలుగా విడిపోయి ఈ ఎన్నికలను వేడెక్కించారు చివరగా జక్కుల అనిల్ తన సమీప అభ్యర్థి చిట్కూరి అనిల్ పై 347 మొత్తంగా 961 ఓట్లు సాధించాడు.జక్కుల అనిల్ అధ్యక్షుడి గా విజయం సాధించాడు చిట్కూరి అనిల్ 641ఓట్లు సాధించాడు బుర్ర రమేష్175ఓట్లు గుడిగందుల రాజు 153 ఓట్లు పబ్బా అజయ్ 25 ఓట్లు పొందారు.జక్కుల అనిల్ విజయం సాధించడం పట్ల కాంగ్రెస్ నాయకులు ఉషా కోయిల ప్రకాష్ చిదురాల స్వరూప ఆదరి రవీందర్ కొలుగూరి రాజు మాడుగుల గోపి శ్రీ రామోజు సమ్మయ్య చంద్రశేఖర్ గుప్తా అశోక్ ముఖర్జీ గుడికందుల శంకరయ్య డబ్బా శంకర్ చిదర శివకుమార్ పెద్దబోయిన హరికృష్ణ హర్షం వ్యక్తం చేశారు.

## బస్ డిపో ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి సీతక్కకి కృతజ్ఞతలు

### -జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ మెంబర్ నరేందర్



మంగపేట, డిశంబర్ 4, సూర్య(మేజర్ న్యూస్):ఏటూరునాగారం నూతన బస్సు డిపో ఏర్పాటుకు అన్ని విధాలుగా సహకరించి ఎటు నాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, మండలాల సుదూర మారుమూల గ్రామాల్లో చిరస్తాయి సంతోషాన్ని నింపిన మంత్రి సీతక్కకి, జిల్లా కాంగ్రెస్ పార్టి అద్యక్షులు పైడాకుల అశోక్ కి, జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ మెంబర్ మురుకుట్ల నరేందర్ ధన్యవాదాలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నో ఏళు ్లగా ఎదురు చూస్తున్న బస్సు డిపో మంజూరుకై ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడ్డ అతి తక్కువ కాలములో నెరవేర్చుడం మంత్రి సీతక్క గొప్పతనానికి చిత్తశుద్ధి కి నిదర్శనం అని అన్నారు. బస్సు డిపో వల్ల మారుమూల ప్రాంతాల ప్రజలకు రవాణా మార్గం సులబతరంగా ఉంటుందని, ఎజన్సీ ప్రాంతాల్లో ఉండే విద్యార్ధులకు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతుంది అని నరేందర్ హర్షం వ్యక్తం చేశారు.

# వివేక్ వెంకటస్వామి ఫ్యామిలీ మీద విషం చిమ్మడం మానుకో

### -ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్



కాటారం, డిసెంబర్ 04, మేజర్ సూర్య న్యూస్: సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో ఈనెల 1న జరిగిన మాలల సింహగర్జన సభ విజయవంతం కావడాన్ని తట్టుకోలేక మందకృష్ణ విషం చిమ్మడాన్ని ఉత్తర తెలంగాణ మాల మహానాడు పీక కిరణ్ ఖండించారు. బుధవారం కాటారంలో పత్రికా విలేకరుల సమావేశంలో ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ మందకృష్ణ ఉపయోగించే భాష మాలలను రెచ్చగొట్టే విధంగా ఉందని గత 30 సంవత్సరాలుగా వర్గీకరణ ఉద్యమాన్ని నడిపిస్తున్న అని చెప్పుకుంటున్న నీ సంఘ స్థాపకులు ఎవరూ నీ వెంట లేరు అంటే, నీ నిజాయితి ఎంటో తెలుస్తుందని 30 సంవత్సరాలుగా ఉద్యమం పేరుతో టిడిపి, కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలతో, దళిత వ్యతిరేక నాయకులతో అంటకాగి సాటి మాలల మీద విషం చిమ్మి దళితుల ఐక్యతను దెబ్బతిస్తున్నాడని పేర్కొన్నారు. అదానితో అంటకాగుతున్న నరేంద్ర మోడీతో ఉన్నావు కదా పార్లమెంట్లో ఫుల్ మెజార్టీ ఉండి, దాదాపు ఇరవై రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ రాజ్యాంగ బద్ధంగా వర్గీకరణ చెయ్యొచ్చు కదా అని ప్రశ్నించారు. రాజ్యాంగ బద్ధంగా చేస్తే మాలలు వ్యతిరేకించరని అలా చేయించకుండా, నిత్యం మాలల మీద విషం కక్కడం బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగమే. నీ స్వార్థ ప్రయోజనాల కోసం మాదిగ జాతికి చేస్తున్న ద్రోహం క్షమించరానిదని 58 దళిత కులాలు నీ వెంట ఉన్నాయి అని చెప్పుకుంటున్న నువు గత ఎన్నికల్లో మాదిగ ఉపకులమైన బైండ్లకు చెందిన కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యకు టికెట్ ఇస్తే ఆమె మాదిగ కాదని బహిరంగంగా వ్యతిరేకంగా పనిచేసినట్టు గుర్తు చేశారు. మాల జాతి మీద, మాల రాజకీయ నాయకుల మీద, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని పీక కిరణ్ తెలిపారు.

## బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు నిలిపివేయాలి

### నరమేధాన్ని భారత ప్రభుత్వం నిలువరింపజేయాలి

### ధర్మపరిరక్షణ సమితి నాయకులు కుమార్, జ్యోతి

### ములుగులో భారీ నిరసన ర్యాలీ




ములుగు రూరల్, డిసెంబర్ 4 (మేజర్ న్యూస్, సూర్య) : పొరుగుదేశమైన బంగ్లాదేశ్ లో హిందూ సన్యాసులు, హైందవులపై జరుగుతున్న క్రూరమైన దాడులు, నరమేథాన్ని నిలువరింపజేయాలని, వారిని రక్షించాలని ధర్మపరిరక్షణ సమితి జిల్లా నాయకులు గంద్రకోట కుమార్, వాంకుడోతు జ్యోతి భారత ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు బుధవారం ములుగులోని ఎస్బీఐ నుంచి ఏరియా ఆస్పత్రి మీదుగా బస్టాండ్ వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాకిస్థాన్ ఆకృత్యాలతో భారతదేశం సహకారంతో బంగ్లాదేశ్ 1971లో ఏర్పడిందని, అక్కడ 11శాతం హిందువులు మైనిరిటీలు ఉన్నారన్నారు. ఏళ్ల తరబడి హిందువులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని నెలల క్రితం రిజర్వేషన్ల పేరుతో అల్లరిమూకలు జరిపిన హింసాత్మక సంఘటనల్లో వందలాది మంది హిందువులు మృతిచెందారన్నారు. హిందువులను టార్గెట్ చేస్తూ చేస్తున్న అరాచకాలను నిలువరింపజేసేలా భారత్ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిందువుల రక్షణ కోసం పనిచేస్తున్న ఇస్కాన్ లాంటి సంస్థలపై పగబట్టి వారిపక్షాన పోరాడుతున్న ఇస్కాన్ స్వామీజీ కృష్ణ ప్రభుదాస్, శ్యామ్ దాస్ ప్రభులను అక్కడి పోలీసులు అరెస్టు చేయడం దారుణమన్నారు. వారిని వెంటనే విడిపించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో వివిధ హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు, మహిళామూర్తులు, అయ్యప్పస్వామి భక్తులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ధర్మపరిరక్షణ సమితి నాయకుడు కొండి సాంబశివ, ముక్కు సుబ్బారెడ్డి, మహేందర్, భాస్కర్ రెడ్డి, బలరాం, రమేష్, దేవేందర్, గోవింద్ నాయక్, వాసుదేవరెడ్డి, నాగరాజులతోపాటు సుమారు 300 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత కక్షలతో మొక్కజొన్న పంట ధ్వంసం

### నలుగురిపై కేసు నమోదు

రేగొండ,డిసెంబర్04(మేజర్ న్యూస్ సూర్య):మండల కేంద్రంలోని రేపాక గ్రామంలో మొక్కజొన్న పంటను పాత కక్షలతో ధ్వంసం చేశారు. ఈ కేసులో నలుగురు పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సందీప్ కుమార్ తెలిపారు. రేపాక గ్రామానికి చెందిన మహిళా రైతు ఓదెమ్మ అదే గ్రామానికి చెందిన మరో రైతు రవికి పాత కక్షలు ఉన్నాయి. పాత కక్షలు మనసులో ఉంచుకున్న రవి అతని కుటుంబ సభ్యులు బుధవారం మధ్యాహ్నము మొక్కజొన్న పంటను ధ్వంసం చేశారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు రవి అతని కుటుంబ సభ్యులు మరో ముగ్గురుపైకేసునమోదు చేసి దర్యాప్తుచేస్తునట్లుఎస్సైసందీప్ కుమార్ తెలిపారు.

### వరంగల్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా కర్ణకంటి రఘు



గీసుగొండ డిసెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు కర్ణకంటి రఘు వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,మండల నాయకులు దోలే చిన్ని,తనకు సహకరించిన యూత్ కాంగ్రెస్ నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

### మాజీ సర్పంచి ని పరామర్శించిన కుడా ఛైర్మన్ ఇనగాల



ఆత్మకూర్ డిసెంబర్ 04,( సూర్య న్యూస్):ఆత్మకూరు మాజీ సర్పంచి చిదురాల సుధాకర్ రెడ్డి తల్లి సూర్యమ్మ బుధవారం మృతి చెందారు. కాగా విషయం తెలుసుకున్న వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి బుధవారం వారి ఇంటికి వెళ్లి సూర్యమ్మ మృతదేహానికి పూలమాల వేసి తన ప్రగాడ సానుభూతిని తెయచేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని ఆయన అన్నారు. ఆయనతోపాటు మాజీ మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ ఏర్కొండ రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ నాగలి సామెల్, తదితరులు ఉన్నారు.